News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :246 | ఖమ్మం | గురువారం అక్టోబర్ 16, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## పంటల కొనుగోళ్ల పర్యవేక్షణకు
# ప్రత్యేకాధికారులు

### సీసీఐ కేంద్రాలను వెంటనే నోటిఫై చేయాలి
### మంత్రి తుమ్మల ఆదేశాలు



తెలంగాణలో వివిధ పంటల కొనుగోళ్ల సీజన్ ప్రారంభమవుతున్నందున వాటి పర్యవేక్షణకు తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులను.. ప్రత్యేకాధికారులుగా నియమిస్తున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జిల్లా కలెక్టర్లు వెంటనే పత్తి కొనుగోళ్లు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బుధవారం పంటల కొనుగోళ్లపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో మంత్రి మాట్లాడుతూ... "ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభిస్తోంది. మొక్కజొన్నలను కొనడానికి కేంద్రం సుముఖంగా లేదు.

వివరాలు 2లో..

## మేడారం జాతరలో రాజ్యమేలుతున్న
# ఆ పెద్ద హస్తం ఎవరిది..?




- "ఈసారైనా జాతరలో అధికారుల అక్రమ వసుళ్ళకి చెక్ పడుతుందా.? కలెక్టర్ సాబ్..!"
- "లేక" ప్రతి ఏటా పాతపాటేనా.? అక్క..!
- "గత జాతరలో మద్యం,విద్యుత్, అటవీ శాఖ,పంచాయతీ, శాఖ అక్రమ వసూళ్లపై దుకాణ్ దార్ల భారీ ఫిర్యాదులు నమోదు."
- "పార్టీ కండువా నీడలో జాతర టెండర్ల హవా విమర్శల వలలోకి జారనున్న పార్టీ..."
- " మేడారం జాతరలో బెల్లం టెండర్ను చేజిక్కించుకునేందుకు బడా బాబుల నక్కజిత్తుల రాజకీయాలు షురూ."
- "ఈసారి జాతరలో మద్యం సిండికేట్ మాఫియా, ప్రభుత్వాన్ని బురిడీ కొట్టించేందుకు పద్మవ్యూహం పన్నుతున్నట్టుగా సమాచారం.."
- "గుంపులో గోవింద అన్నట్టుగా, వన్య ప్రజల జాతరలో కల్తీ లిక్కర్ సరఫరా పై ఆరోపణలు వెల్లడి.?"
- "పేరుకే పెసా చట్టాలు' అడవి నుంచి ఆదివాసి అసెంబ్లీకి చేరిన, ఆదివాసి ఆకలి అరుపులు మాత్రం ఆగలేదు.."
- "ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు, అడవి తల్లి జాతరలో ఆదివాసిల వర్గ భేదాలు ఎందుకు.?"
- "జిల్లా జాతీయ రహదారుల అసంతృప్తి వల్ల భారీగా ప్రమాదాలు జరిగే వైనం.."
- "జాతర ఊపులో రాష్ట్ర సరిహద్దుల్లో అక్రమ హవాలా కి అవకాశాలు భారీగా మారనున్నాయా.?."
- "జాతరకు ముందే జిల్లా అధికారుల జాడ.! జాతరలో కానరాదు అధికారుల నీడ.!"

"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"

తెలంగాణ రాష్ట్రంలో కుంభమేళాగా పిలవబడుతున్న ములుగు జిల్లాలోని అతిపెద్ద ఆదివాసుల వన్య జాతరే..! మేడారం వీర వనితల శ్రీ సమ్మక్క - సారలమ్మ జాతర. మేడారం జాతర పై ప్రభుత్వం పెట్టే పెట్టుబడులు ఒక వంతు అయితే.! దానికి పది వంతులు... జాతర పై వచ్చే ఆదాయం ఎక్కువా.! శతాబ్దాలు కొలది జాతర ఉత్సవాలు జరుగుతున్న ఇప్పటిదాకా జాతర పై వచ్చే ఆదాయం మాత్రం గోప్యం గానే ఉంటుంది... గుడి ఆదాయం లెక్కల విషయంలో ప్రభుత్వం ప్రజలకు నమ్మదగిన స్పష్టత కల్పించకపోవడంపై భక్తులలో పలు రకాల అనుమానాలకు

వివరాలు 2లో..






## బీసీల సంక్షేమానికి మా పార్టీ కట్టుబడి ఉంది

### 18న బంద్‌కు భారత రాష్ట్ర సమితి మద్దతు ఇస్తున్నట్లు వెల్లడి



బీసీల సంక్షేమానికి తమ పార్టీ కట్టుబడి ఉందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యతో కలిసి వివిధ బీసీ సంఘాల నేతలు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌తో సమావేశమయ్యారు. ఈనెల 18న బీసీ సంఘాలు నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త బంద్‌కు మద్దతు ఇవ్వాలని

వివరాలు 2లో..

## జాగృతి బ్యానర్ నుంచి కేసీఆర్ ఫొటో ఔట్...
## నా తోవ నేను వెతుక్కుంటున్నానన్న కవిత

- ఇంకా ఆ చెట్టు కింద ఉండలేను
- కేసీఆర్ ఫొటో పెట్టుకోవడం నైతికత కాదు
- జయశంకర్ సార్ ఫొటో వాడుతాను
- 'జాగృతి జనంబాట' పై ఎమ్మెల్సీ కవిత
- ఈ నెల 25న నిజామాబాద్ లో ప్రారంభం




వివరాలు 2లో..

## 2040లో భారతీయ వ్యోమగామి చంద్రుడిపై అడుగు పెడతారు

- అంతరిక్ష రంగ అభివృద్ధికి అనేక ప్రాజెక్టులు చేపట్టినట్లు వెల్లడి
- 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపిస్తామన్న ఇస్రో చీఫ్
- దేశంలో ఇప్పుడు 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పని చేస్తున్నాయన్న ఇస్రో చీఫ్




వికసిత భారత్‌కు సూచికగా 2040లో భారతీయ వ్యోమగామి చంద్రుడిపై అడుగు పెట్టనున్నారని ఇస్రో ఛీఫ్ నారాయణన్ పేర్కొన్నారు. అంతరిక్ష రంగ అభివృద్ధికి ప్రస్తుతం అనేక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.వాటిలో 80 వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్ల తయారీ, 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపడం,

వివరాలు 2లో..

## పండగ ఆఫర్లతో
# సైబర్ వల..

### ఆన్‌లైన్ షాపింగ్‌లో జాగ్రత్త అంటూ పోలీసుల హెచ్చరిక!



- పండగ సీజన్‌లో పెరిగిన సైబర్ మోసాలపై హైదరాబాద్ పోలీసుల హెచ్చరిక
- నకిలీ వెబ్‌సైట్లు, ఏపీకే ఫైల్స్‌తో ఆన్‌లైన్ షాపర్లే లక్ష్యంగా మోసాలు
- గిఫ్ట్ ఆఫర్ నమ్మి రూ.1.40 లక్షలు నష్టపోయిన సికింద్రాబాద్ మహిళ
- ఫేక్ కస్టమర్ కేర్‌కు కాల్ చేసి వృద్ధుడు రూ.1.02 లక్షలు పోగొట్టుకున్న వైనం
- గుర్తుతెలియని లింకులు, యాప్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచన
- మోసపోతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని వెల్లడి

వివరాలు 2లో..



## తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

- ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో కీలకోపన్యాసం చేయనున్న మంత్రి
- దేశంలో ఈ గౌరవం దక్కిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు
- ఆహ్వానించిన ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ

వివరాలు 2లో..

## రన్నింగ్ ట్రైన్ లో మహిళపై అత్యాచారం..
# గుంటూరులో దారుణం

- బోగీలో ఒంటరిగా ఉన్న తనను కత్తితో బెదిరించి రేప్ చేశాడని వెల్లడి
- గుంటూరు, పెద్దకూరపాడు స్టేషన్ల మధ్య ఘటన
- చర్లపల్లి చేరుకున్నాక రైల్వే పోలీసులకు బాధితురాలి ఫిర్యాదు




రైలు ప్రయాణంలో ఒంటరిగా ఉన్న మహిళపై ఓ దుండగుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. బోగీలో బాధితురాలు తప్ప ఎవరూ లేకపోవడాన్ని అవకాశంగా తీసుకున్న దుండగుడు.. కత్తితో బెదిరించి అత్యాచారం చేయడంతో పాటు బాధితురాలి డబ్బు, నగలు ఎత్తుకెళ్లాడు. ఏపీలోని రాజమహేంద్రవరం

వివరాలు 2లో..

## తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం లభించింది. ఆయన 'ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో కీలకోపన్యాసం చేయనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో ఇది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సదస్సుగా పరిగణించబడుతుంది. ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ ఈ మేరకు ఆయనను ఆహ్వానించారు. దేశంలో ఈ గౌరవం పొందిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు కావడం విశేషం. ఈ సదస్సు ఈ నెల 21 నుండి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరగనుంది. గత రెండేళ్లలో లైఫ్ సైన్సెస్ రంగంలో సాధించిన పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగిస్తారు. అదే సమయంలో తెలంగాణ లో ఈ రంగంలో ఉన్న అనుకూలతలు, అవకాశాలను గురించి ఆయన ప్రస్తావిస్తారు.

## పండగ ఆఫర్లతో సైబర్ వల..

పండగ సీజన్ సమీపిస్తుండటంతో ఆన్‌లైన్ షాపింగ్ చేసే వారు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరించారు. దీపావళి సందర్భంగా సైబర్ నేరగాళ్లు భారీ డిస్కౌంట్లు, బహుమతుల పేరుతో వినియోగదారులను ఆకర్షించి, ఆర్థికంగా మోసగిస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. నకిలీ ఈ-కామర్స్ సైట్లు, ప్రమాదకరమైన ఏపీకే ఫైల్స్, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా ప్రకటనల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని పోలీసులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు.

**మోసగాళ్లు అనుసరిస్తున్న విధానం**

సైబర్ నేరగాళ్లు పండగ వాతావరణాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్ వస్తువులు, బహుమతులపై నమ్మశక్యం కాని ఆఫర్లతో కూడిన లింకులను సర్క్యులేట్ చేస్తున్నారు. ఈ లింక్‌లపై క్లిక్ చేయడం లేదా వారు పంపిన ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా బాధితుల ఫోన్లలోకి మాల్‌వేర్ ప్రవేశిస్తుంది. దీని సాయంతో వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు, క్రెడిట్/డెబిట్ కార్డు నంబర్లు, ఓటీపీలను దొంగిలించి ఖాతాలు ఖాళీ చేస్తున్నారు. కొందరు "దీపావళి గిఫ్ట్" వచ్చిందని నమ్మించి, ప్రాసెసింగ్ ఫీజు పేరుతో చిన్న మొత్తంలో డబ్బులు కట్టించుకుని, ఆ తర్వాత పెద్ద మొత్తంలో దోచేస్తున్నారు.

**నగరంలో వెలుగుచూసిన మోసాలు**

కేస్ స్టడీ 1: సికింద్రాబాద్‌కు చెందిన 29 ఏళ్ల మహిళకు ఓ ప్రముఖ షాపింగ్ సైట్ ప్రతినిధులుగా నమ్మించి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. ఆమె గతంలో చేసిన కొనుగోలు వివరాలు చెప్పి, ప్రత్యేక గిఫ్ట్ ఆఫర్‌కు ఎంపికయ్యారని తెలిపారు. రూ.5,000 విలువైన వస్తువు కొనుగోలు చేసి, ఆ మొత్తాన్ని నేరుగా ఓ బ్యాంక్ ఖాతాకు పంపాలని సూచించారు. ఆ తర్వాత గిఫ్ట్‌గా రానున్న ఐఫోన్ 13 కోసం జీఎస్టీ కింద రూ.9,840 చెల్లించాలని కోరారు. వారి మాటలు నమ్మిన ఆమె, పలు దఫాలుగా మొత్తం రూ.1,40,000 బదిలీ చేసి మోసపోయారు.

కేస్ స్టడీ 2: అజంపురాకు చెందిన 69 ఏళ్ల వృద్ధుడు ఓ ఆన్‌లైన్ యాప్ కస్టమర్ కేర్ కోసం గూగుల్‌లో వెతకగా, నకిలీ నంబర్ లభించింది. దానికి కాల్ చేయగా, అవతలి వ్యక్తి వాట్సాప్‌లో ఒక ఏపీకే ఫైల్ పంపి ఇన్‌స్టాల్ చేసుకోమని చెప్పాడు. అలా చేసిన వెంటనే, మోసగాళ్లు అతని కుటుంబ సభ్యుల ఫోన్లపై రిమోట్ యాక్సెస్ సంపాదించి, వారి బ్యాంకు ఖాతాల నుంచి రూ.1,02,194 విత్‌డ్రా చేశారు.

**ప్రజలకు పోలీసుల సూచనలు**

గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింక్‌లను క్లిక్ చేయవద్దు, అనధికారిక ఏపీకే ఫైల్స్‌ను ఇన్‌స్టాల్ చేయవద్దు. కేవలం విశ్వసనీయ, గుర్తింపు పొందిన ఈ-కామర్స్ వెబ్‌సైట్ల నుంచే కొనుగోళ్లు చేయాలి. అపరిచిత లింకులు, పోర్టళ్లలో మీ బ్యాంకింగ్, కార్డు వివరాలను ఎట్టిపరిస్థితుల్లోనూ నమోదు చేయవద్దు. బహుమతులు, రివార్డులు, లక్కీ డ్రాల పేరుతో వచ్చే కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దు. అన్ని ఆన్‌లైన్ బ్యాంకింగ్, షాపింగ్ ఖాతాలకు టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్ (2FA) ఎనేబుల్ చేసుకోండి.

ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. తక్షణమే స్పందిస్తే మోసపూరిత లావాదేవీలను నిలిపివేసి, నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు.

## 2040లో భారతీయ వ్యోమగామి చంద్రుడిపై అడుగు పెడతారు

- మొదటి పేజి తరువాయి

2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, చంద్రుడిపై అధ్యయనానికి వీనస్ ఆర్బిటర్ మిషన్ ఏర్పాటు వంటి లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు తెలిపారు. 2027లో చేపట్టబోయే మానవసహిత గగనయాత్ర మిషన్ ప్రణాళికాబద్ధంగా సాగుతోందని వెల్లడించారు. 2040 నాటికి తొలి మానవసహిత చంద్రయాత్ర చేపట్టాలని ప్రధాన మంత్రి నిర్దేశించారని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఈ అంతరిక్ష యాత్ర కీలకమని ఆయన అన్నారు. కొన్నేళ్ల క్రితం అంతరిక్ష రంగంలో రెండు లేదా మూడు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణపై అధ్యయనం కోసం 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని ఇస్రో చీఫ్ వెల్లడించారు. వ్యవసాయం మొదలు వాహన పర్యవేక్షణ వరకు ఉపగ్రహ ఆధారిత అనువర్తనాల అధ్యయనానికి ఈ ప్రయోగాలు ఉపయోగపడుతున్నాయని తెలిపారు.

## రన్నింగ్ ట్రైన్ లో మహిళపై అత్యాచారం.. గుంటూరులో దారుణం

- మొదటి పేజి తరువాయి

సంత్రగచి స్పెషల్ ట్రైన్ లో ఈ దారుణం చోటుచేసుకుంది. బాధితురాలు, పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. చర్లపల్లి వెళ్లేందుకు బాధిత మహిళ రాజమహేంద్రవరంలో సంత్రగచి స్పెషల్ ఎక్కింది. రైలు గుంటూరు దాటిన తర్వాత ఆ బోగీలో తను తప్ప ఎవరూ లేరని, ఇంతలోనే 40 సంవత్సరాల వయస్సున్న దుండగుడు బోగీలోకి వచ్చాడని తెలిపింది. తాను ఒంటరిగా ఉండడాన్ని అవకాశంగా తీసుకున్న నిందితుడు.. కత్తితో బెదిరించి తనపై అఘాయిత్యం చేశాడని తెలిపింది. రైలు గుంటూరు, పెద్దకూరపాడు మధ్య ప్రయాణిస్తుండగా ఈ దారుణానికి పాల్పడ్డాడని చెప్పింది. అనంతరం, తన హ్యాండ్ బ్యాగ్, సెల్ ఫోన్ లాక్కుని పెద్దకూరపాడు స్టేషన్ లో రైలు ఆగగానే దిగిపోయాడని తెలిపింది. చర్లపల్లికి చేరుకున్నాక బాధితురాలు జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రైల్వే పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి.. దర్యాప్తు ప్రారంభించారు.

## మంత్రి కొండా సురేఖ నివాసం వద్ద హైడ్రామా

- మొదటి పేజి తరువాయి

సురేఖ కుమార్తె సుస్మిత కిందకు వచ్చి.. మీరెరవంటూ ప్రశ్నించారు. తాము పోలీసులమని, సుమంత్‌ను అదుపులోకి తీసుకునేందుకు వచ్చామని చెప్పగా... ఆమె తాను ఇంట్లోకి అనుమతించబోమంటూ ఖరాకండీగా చెప్పారు. ఈలోగా.. ఇంట్లో ఉన్న మంత్రి సురేఖ, సుమంత్ బయటకు వచ్చి ఒకే కారులో బయటకు వెళ్లిపోయారు.

**కాంగ్రెస్ పెద్దలే ఇవన్నీ చేయిస్తున్నారు: సుస్మిత**

తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలే ఇవన్నీ చేయిస్తున్నారని సుస్మిత విలేకరుల వద్ద ఆరోపించారు. తన తల్లితండ్రులనే లక్ష్యంగా చేసుకుని.. కుట్రలు పన్నుతున్నారని అన్నారు. బీసీలకు ప్రాధాన్యమివ్వాలని రాహుల్‌గాంధీ అంటుంటే.. పెద్దలు తమను తొక్కేస్తున్నారని అన్నారు. వాస్తవానికి సుమంత్‌ను అడ్డం పెట్టుకుని మా అమ్మను అరెస్ట్ చేసేందుకు మహిళా పోలీసులు వచ్చారని ఆమె ఆరోపించారు. వరుసగా తప్పులు చేస్తున్న భారత రాష్ట్ర సమితి నాయకులను వదిలి.. తమపై పడుతున్నారని విమర్శించారు. "మా ఓఎస్డీ సుమంత్‌ను నిన్న తీసేశారని తెలిసింది. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గం హుజూర్‌నగర్‌లోని డెక్కన్ సిమెంట్స్‌లో పనిచేస్తున్న ఒక వ్యక్తిపై తుపాకి గురిపెట్టి డబ్బులు ఇవ్వాలంటూ సుమంత్ బెదిరించారన్నది ఆరోపణ. ఇదే విషయాన్ని సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని మేం అడిగితే.. మంత్రి ఉత్తమ్ ఐజీకి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇదే విషయాన్ని ఉత్తమ్‌ను అడిగితే...తాను ఎవరిపైనా ఫిర్యాదు చేయలేదని అన్నారు. మరి ఎవరు ఫిర్యాదు చేస్తే... ఇంత రాత్రివేళ పోలీసులు మా ఇంటికి వచ్చారు? డెక్కన్ సిమెంట్స్ వారితో మీటింగ్‌లో సుమంత్‌తోపాటు రోహిన్‌రెడ్డి కూడా ఉన్నారు. అది సాధారణ సమావేశమే కానీ.. బెదిరింపు ఎలా అవుతుంది? అలా అయితే అందులో రోహిన్‌రెడ్డి కూడా బాధ్యులే కదా? ఈ మొత్తం వ్యవహారం వెనుక వేం నరేందర్ రెడ్డి, కడియం శ్రీహరి ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ కూడా ఉంది. సుమంత్‌ను అదుపులోకి తీసుకుని కొండా మురళి చెబితేనే నేను బెదిరించానని ఆయనతో పోలీసులు తెల్లకాగితంపై రాయించి, ఆ తర్వాత మా నాన్నను అరెస్ట్ చేస్తారు. ఇప్పటికే మా నాన్నకు గన్‌మెన్‌ను తొలగించారు. మాజీ మావోయిస్టు అయిన కొండా మురళికి రక్షణ కొనసాగించకుండా గన్‌మెన్లను ఎందుకు తొలగించారు?" అంటూ ప్రశ్నించారు.

# మేడారం జాతరలో రాజ్యమేలుతున్న ఆ పెద్ద హస్తం ఎవరిది..?

- మొదటి పేజి తరువాయి

దారితీస్తున్నాయి.. అంతేకాకుండా ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా , సమ్మక్క సారలమ్మ జాతర ఆదాయం ఏ స్థాయికి చేరిందో ఏ దారి పడుతుందో ఇప్పటిదాకా ఆదివాసి సంఘాలతో పాటు భక్తులకు కూడా అంత చిక్కని ఒక చీకటి మిస్టరీగానే మిగిలిపోతుంది.....ఏ ప్రభుత్వం వచ్చిన అక్కడి లెక్కలు మాత్రం మేడారం పొలిమేర దాటడం అంటేనే' గగనం అవుతుంది..... రెండేళ్లకు ఒకసారి జరిగే' సమ్మక్క సారలమ్మ వీర వనితల మహా జాతరకు ఆశగా భక్తితో బంగారు మొక్కులతో ఎదురు చూసేవాళ్ళు కొంతమంది అయితే, అక్రమ ఆదాయాలని అధికారుల అండదండలతో చేజిక్కించుకోవాలని స్వార్థపు చూపులు కొంతమందివి.... గత జాతరలో మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణంలో అమ్మవారుల ఆశీస్సులతో వ్యాపారం చేసుకుంటూ పూట గడుపుదామని. పొట్ట చేత పట్టుకొని దూర ప్రాంతాల నుంచి మేడారం జాతరకు వలస వచ్చి, వ్యాపారం చేసుకునే వారిపై కూడా మద్యం, విద్యుత్, పంచాయతీ, ఫారెస్ట్, శాఖలు రాబందు ముసుగులో ఉన్న కొంతమంది అవినీతి అధికారులు వ్యాపారస్తులపై అక్రమ వసుళ్ళకు పాల్పడడంతో జాతరకే అపకీర్తిని గతంలో తెచ్చిపెట్టాయి... రాష్ట్ర ప్రభుత్వం జాతర గొప్పతనం గురించి బహిరంగంగా గొప్పలు చెప్పుకుంటుంటే" జాతరలో మాత్రం కొంతమంది ప్రభుత్వ అధికారులు వ్యాపారస్తులపై చేతివాటం చూపిస్తున్నారు....ఇదంతా గమనించిన భక్తులు చిరు వ్యాపారస్తుల పట్ల అక్కడి పర్యవేక్షణ అధికారులు ప్రవర్తించిన తీరును దుర్మార్గపు చర్యగా భక్తులు భావించారు.....ఈసారైనా ప్రభుత్వం మారడంతో మేడారం జాతరలో జరిగే అక్రమాలకు చెక్ పడుతుందా లేక కొనసాగుతుందా అనే విషయం తెలియాల్సి ఉంది...పేరు గొప్ప ఊరు దిబ్బ అనే సామెత మాదిరిగా షెడ్యూల్ ప్రాంతాలలో పిసా చట్టాలకు ప్రభుత్వం సహకరిస్తున్నట్టుగా ప్రజలకు కల్లబొల్లి కబుర్లు చెబుతూ నామ్ కే వాస్తి గా కొన్ని ప్రభుత్వ కార్యకలాపాలకు గిరిజనులను బినామీలుగా ముందు పెట్టి, గిరిజనేతరులు రాజ్యమేలుతున్నారు... గిరిజనుల ఆర్థిక పరిస్థితుల వల్లే

దళార్ల చేతిలో కీలుబొమ్మలుగా . బినామీలుగానే మిగిలిపోతున్న గిరిజన వాసులు... వేసే టెండర్ నామిని పేరు గిరిజనుడిదే కానీ ఆ గిరిజనుడి టెండర్ మీద వచ్చే ఆదాయం మాత్రం గిరిజనేతరులదే గిరిజన షెడ్యూల్ ప్రాంతాలలో పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తున్న గిరిజనేతరుల ఎదుగుదలకు తిన్నింటి వాసాలు లెక్కబెడుతున్నటువంటి కొంతమంది గిరిజనలే కారణమని గిరిజన సంఘాలు భావిస్తున్నాయి.. అడవి నుంచి అసెంబ్లీ దాకా ఆదివాసి వెళ్లగలిగాడు కానీ, ప్రస్తుతం దర్శనమిస్తున్న స్వార్థపు రాజకీయాల వల్ల గిరిజనులకి గుప్పెడు బువ్వ కూడా దొరకడం లేదు.... మేడారం సమ్మక్క - సారలమ్మ దేవతలకు ఆరగించడానికి ఎన్నో ఏళ్లుగా సాంప్రదాయంగా వస్తున్న మద్యం విషయంలో మాత్రం ఈసారి జాతరలో ప్రభుత్వం కట్టు భద్రతలు తీసుకోకపోతే" కల్తీ లిక్కర్ సరఫరా అవుతుంది అన్న ఆరోపణ ఒకవేళ నిజమే అయితే ఆ కల్తీ మద్యానికి భక్తుల ప్రాణాలు బలవుతాయి... ఇప్పటికే ములుగు జిల్లా వ్యాప్తంగా జిల్లా లో ప్రమాదకరంగా ఉన్న జాతీయ రహదారుల పట్ల నిత్య కథనాలు వస్తున్నప్పటికీ, అధికారులు మాత్రం కథనంపై కాలు మెదపడం లేదు.. ములుగు జిల్లా అంటే ఒక పర్యటన జిల్లా అని గొప్పలు చెప్పుకోవడమే కాదు' ప్రయాణికుల బాధ్యతను కూడా ప్రభుత్వమే భరించాలి అని పలువురు మేడారం జాతర నిమిత్తం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు... ములుగు జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో హవాలా పేరుతో ఎన్నో అక్రమ రవాణాలను నిత్యం పోలీసులు వాహన తనిఖీలతో చెక్ పెడుతున్నప్పటికీ ఆగని హవాలా గ్యాంగ్ కి మేడారం మహా జాతర హడావిడి, అక్రమ రవాణా దారులకు ఒక అవకాశంగా మారనుందా..! దీనిపట్ల జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి. అంటూ పలువురు సీనియర్ సిటిజెన్లు ప్రభుత్వానికి సూచనలు ఇచ్చారు.. జాతరకి అంతా సంసిద్ధం చేశామని రెండు నెలలకి ముందే చేతులు దులుపుకునే జిల్లా అధికార యంత్రాంగం జాతర అనంతరం కూడా అక్కడి గ్రామస్తుల ఆరోగ్య పర్యవేక్షణ పూర్తి బాధ్యతలు ప్రభుత్వమే వహించాలి అంటూ అంతే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోనే కుంభమేళాకి దీటుగా జరగబోయే వీర వనితల శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం జాతరకు ఫ్రీ బస్ సౌకర్యం మహిళలకు మరియు భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం రవాణా విషయంలో అప్రమత్తంగా ఉండాలి అంటూ జిల్లావ్యాప్తంగా ఆదివాసి సంఘాలు డిమాండ్ చేస్తున్నారు...

# జాగృతి బ్యానర్ నుంచి కేసీఆర్ ఫొటో ఔట్...

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెన్షన్ కు గురైన కవిత తెలంగాణ జాగృతి పేరుతో కార్యక్రమాలు చేస్తున్న విషయం తెలిసిందే. మొన్నటి వరకు కేసీఆర్ ఫొటోను తన బ్యానర్ లో వాడుకున్న కవిత .. ఇకపై తన తండ్రి ఫొటో వాడనని తేల్చేశారు. దీంతో బాపు కేసీఆర్ ఫొటో లేకుండానే కవిత యాత్ర సాగనుంది. కేసీఆర్ ఉద్యమకారుడని, తెలంగాణ తెచ్చిన వ్యక్తి అని కానీ ఆయన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా కూడా ఉన్నారని అన్నారు.

ఆ పార్టీ నుంచి సస్పెండ్ అయిన తర్వాత ఆ చెట్టు కింద ఉండలేనని అన్నారు. తన తోవ తాను వెతుక్కుంటున్నానని కవిత చెప్పారు. కేసీఆర్ ఫొటో పెట్టుకోవడం కూడా నైతికత కాదని చెప్పారు. తన బ్యానర్ పై జయశంకర్ సార్ ఫొటో పెట్టుకుంటానంటూ క్లారిటీ ఇచ్చారు. ఈ నెల 25 నుంచి తాను తెలంగాణ వ్యాప్తంగా జాగృతి జనంబాట పేరుతో యాత్ర చేయనున్నట్టు కవిత ప్రకటించారు.

ఈ మేరకు సంస్థ కార్యాలయంలో ఇవాళ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ నెల 25 న నిజామాబాద్ జిల్లాలో తన యాత్ర మొదలవుతుందని వెల్లడించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 13తో తన యాత్ర హైదరాబాద్ లో ముగుస్తుందని అన్నారు. తన యాత్రకు సంబంధించిన షెడ్యూల్ ను కూడా కవిత రిలీజ్ చేశారు.

# బీసీల సంక్షేమానికి మా పార్టీ కట్టుబడి ఉంది

- మొదటి పేజి తరువాయి

వారు కోరగా.. భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున సంపూర్ణ మద్దతునిస్తామని కేటీఆర్ వెల్లడించారు. ఈ సమావేశంలో భారత రాష్ట్ర సమితి నేతలు తలసాని శ్రీనివాసయాదవ్, గంగుల కమలాకర్, మధుసూదనాచారి, శ్రీనివాస్‌గౌడ్, బీసీ నేతలు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. "కాంగ్రెస్ పార్టీ బీసీ సంక్షేమానికి రూ.లక్ష కోట్ల బడ్జెట్, బీసీ సబ్-ప్లాన్ వంటి అనేక హామీలిచ్చింది. కానీ వాటిలో ఒక్కటీ అమలు చేయలేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీసీ సమాజంపై నిజమైన ప్రేమ లేదు. కాంగ్రెస్ ప్రకటించిన 42% రిజర్వేషన్ కేవలం స్థానిక సంస్థల ఎన్నికలకే పరిమితం. విద్య, ఉపాధి సహా అన్ని రంగాలకు కూడా ఇదే ప్రాతినిధ్యాన్ని విస్తరించాలి. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ఐదు రకాలుగా మాట్లాడుతోంది. రాజ్యాంగ సవరణ, పార్టీ ప్రకటన, ఆర్డినెన్స్, బిల్లు, ఇప్పుడు రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే సాధ్యమవుతుందని చెబుతోంది. ఇది కాంగ్రెస్ చిత్తశుద్ధిలేమికి నిదర్శనం. రాహుల్‌గాంధీ, నరేంద్రమోదీ కలిసి వస్తే.. బీసీ రిజర్వేషన్ల సమస్య నిమిషంలో పరిష్కారమవుతుంది. పార్లమెంటులో ఈ బిల్లు తీసుకొస్తే.. మా పార్టీ తరఫున అనుకూలంగా ఓటు వేస్తాం" అని కేటీఆర్ హామీ ఇచ్చారు.

# పంటల కొనుగోళ్ల పర్యవేక్షణకు ప్రత్యేకాధికారులు

- మొదటి పేజి తరువాయి

రైతుల ప్రయోజనాల దృష్ట్యా మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలు గురువారం నుంచి ప్రారంభిస్తాం. సోయాబీన్ కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నాం. సీసీఐ టెండర్ల ప్రక్రియ పూర్తయింది. కలెక్టర్లు కొనుగోలు కేంద్రాలపై గురువారంలోగా నోటిఫై చేయాలి. ఉమ్మడి జిల్లా పరిధిలోని కలెక్టర్లతో సమన్వయం చేసుకొని, కొనుగోళ్లు సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేకాధికారులను నియమిస్తున్నాం. వరంగల్ జిల్లాకు ఉద్యాన సంచాలకురాలు, నల్గొండకు వ్యవసాయశాఖ సంచాలకుడు, ఖమ్మం జిల్లాకు మార్కెటింగ్ సంచాలకురాలు, నిజామాబాద్‌కు గిడ్డంగుల సంస్థ ఎండీ, మహబూబ్‌నగర్‌కు హాకా ఎండీ, మెదక్‌కు మార్క్‌ఫెడ్ ఎండీ, రంగారెడ్డికి ఆయిల్‌ఫెడ్ ఎండీ, ఆదిలాబాద్‌కు విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్, కరీంనగర్ జిల్లాకు ఆగ్రోస్ ఎండీలు బాధ్యతలు నిర్వర్తిస్తారు" అని వివరించారు.

# సురక్షా యాప్‌తో స్కాన్ చేశాకే మద్యం విక్రయాలు

రాష్ట్రంలో ఏపీ ఎక్సైజ్ శాఖ రూపొందించిన ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా బార్ కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాతే మద్యం విక్రయాలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. వినియోగదారులు మద్యం

బాటిళ్లపై బార్ కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాతే కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. బుధవారం ఆర్టీజీఎస్‌లో నిర్వహించిన సమీక్షలో ఎక్సైజ్ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గతంలో మద్యం దుకాణాలను డిజిటలైజ్ చేయలేదని అందుకే క్రిమినల్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని ముఖ్యమంత్రి అన్నారు. నకిలీ మద్యాన్ని తయారు చేసి విక్రయించేందుకు ప్రయత్నించారని అన్నారు. యాచకుడు చనిపోయినా దానిని మద్యం కేసుగా మలిచే ప్రయత్నం చేశారని ముఖ్యమంత్రి ఆక్షేపించారు. మద్యం కుంభకోణంలో ఉన్న వ్యక్తులు దీనిని రాజకీయం చేసి గవర్నర్‌కు ఫిర్యాదు చేయడానికి కూడా సిద్ధపడ్డారని అన్నారు. గతంలో విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం ఏరులై పారించారన్నారు. రాష్ట్రంలో బెల్టు దుకాణాల ద్వారా విక్రయాలు చేసేందుకు ప్రయత్నిస్తే పీడీ యాక్టు ద్వారా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అవసరమైతే దీని కోసం చట్టాన్ని కూడా సవరించడానికి సిద్ధం అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బెల్టు దుకాణాల నిర్వహణలో ఏ పార్టీ వారున్నా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా బార్ కోడ్ స్కాన్ చేశాకే మద్యం కొనుగోలు చేసేలా అవగాహన పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. స్కాన్ చేసిన వెంటనే వివరాలు తెలిసేలా డిజిటల్ బోర్డును కూడా మద్యం దుకాణంలో వద్ద ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. బాటిల్ ధర, నాణ్యత, తయారీ వివరాలు తెలిసేలా ఈ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో నకిలీ మద్యానికి తావులేకుండా తనిఖీలు ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు.

**త్వరలో బీర్ బాటిళ్లకూ బార్ కోడ్ పెట్టండి**

రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల్లో ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌తో స్కాన్ చేసిన తర్వాతే మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ఈ నెల 13 తేదీ నుంచి సురక్షాయాప్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్‌ను ఇప్పటి వరకూ 27 వేల మందికి పైగా డౌన్ లోడ్ చేసుకున్నారని ఎక్సైజ్ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ యాప్ ద్వారా 53,430 మంది మద్యం బాటిల్లను స్కాన్ చేశాకే మద్యం కొనుగోలు చేశారని తెలిపారు. ఇందులో 50,394 బాటిళ్లకు సంబంధించిన వివరాలు అక్కడికక్కడే కొనుగోలుదారులకు తెలిశాయని వివరించారు.

1348 మంది సరైన సమాచారాన్ని ఎంటర్ చేయకపోవటంతో ఇబ్బందులు వచ్చాయని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని 1248 మంది స్కాన్ చేసినట్టు అధికారులు వివరించారు. లొకేషన్ ఆధారంగా వీటిని గుర్తించామని ముఖ్యమంత్రికి తెలిపారు. యాప్ స్కాన్ ద్వారా చేస్తున్న విక్రయాల్లో ఒక్క నకిలీ మద్యం బాటిల్ కూడా వెలుగు చూడలేదని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు మరింత పకడ్బందీగా వ్యవస్థను తయారు చేయాలని ఆదేశించారు. త్వరలోనే బీర్ బాటిళ్లకు కూడా బార్ కోడ్ ను పెట్టాలని సూచించారు. ఈ అంశంలో ప్రజల్లో విశ్వాసం పెంచేలా చూడాలని పేర్కొన్నారు. ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

# మేక సృజనని అభినందించిన పుర ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 15,** బూర్గంపాడు మండలం ఎస్సీ కాలనీకి చెందిన మేక పున్నం కుమార్తె మేక సృజన తెలంగాణ రాష్ట్ర మహిళా ఫుట్బాల్ జట్టుకి ఎంపిక కావటం ఎంతో సంతోషంగా ఉందని ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ తెలిపారు. సృజనని వారి బంధువుల ను పాకాల దుర్గా ప్రసాద్ ఆహ్వానించి శాలువా కప్పి సత్కరించారు. చదువుకున్న, టాలెంట్ ఉన్న వారిని ప్రోత్సహించాలని అప్పుడే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని చాలా సంతోషంగా ఉందని వారి కుటుంబ సభ్యులను కూడా అభినందించారు. సృజన అంచలంచలుగా ఎదగాలని ఆశీర్వదించారు.

# ఇసుక లారీల వల్ల ధ్వంసం అయిన రోడ్లు బాగు చేయకపోతే ప్రజా ఉద్యమం తప్పదు.

- మళ్లీ రోడ్డు ఎక్కుతున్న ఇసుక లారీలు.
- చోద్యం చూస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15,** భద్రాచలం నియోజకవర్గం లో వేలాది ఇసుక లారీల వల్ల ప్రజా రవాణాకు ఆటంకం కలుగుతుందని, అధికారులకు ప్రజాప్రతినిధులకు స్థానిక ఎమ్మెల్యేకు పట్టింపు లేనట్టుగా కనపడుతుందని.. ఎంపీలు ఎమ్మెల్యేలు కూడా ఏజెన్సీ ప్రాంతం పై చిన్నచూపు చూపుతున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రావులపల్లి రాంప్రసాద్, నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ అన్నారు..

దాదాపు 3 నెలలుగా రోడ్లు విధ్వంసం అయిపోయి, రోడ్ల పక్కన ఉన్న పంట పొలాలు నాశనం అయి ప్రజలు రైతాంగం నానా ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని స్థితిలో ప్రభుత్వం లేదని ఇసుక లారీల విధ్వంసానికి గురైన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి బాగు చేయాలని డిమాండ్ చేశారు... ఈ ప్రాంత సహజ సంపద ద్వారా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్న ఈ ప్రాంత ప్రజలును అభివృద్ధిని రోడ్లు విధ్వంసం అవుతున్న పట్టించుకునే దాఖలాలు లేవని ఈ ప్రాంతంలో సంపద దోచుకుంటూ ఈ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతుంటే జిల్లా మంత్రులు, అధికార యంత్రాంగం చోద్యం చూస్తూ ప్రజల్ని నయవంచనకు గురిచేస్తుందని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇసుక లారీల సమస్య పై రోడ్లు విధ్వంసమైన పట్టించుకోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్రస్థాయిలో ఆందోళన నిర్వహిస్తామని రావులపల్లి,మానే తెలియజేశారు

కోట్లాది రూపాయల ముడుపులు ఇసుక వ్యాపారం ద్వారా చేతులు మారుతున్నాయని ప్రజా ప్రతిథులు ప్రజలను పట్టించుకోవడం మరిచిపోయి ముడుపుల కోసం ప్రజలు ఇబ్బంది పెడుతున్నారని అన్నారు...

# ఘనంగా భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి



**సెప్టెంబర్ 15 సి (కె న్యూస్) అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**
నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఆక్సిజన్ పార్క్ గౌరవ ఏపీజే అబ్దుల్ కలాం సర్కిల్ వద్ద జయంతిని పురస్కరించుకొని ఖేడ్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు వివిధ సంఘాల నాయకులు ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రవీందర్ నాయక్

మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అహిర్, పరుశరామ్, బిఆర్ఎస్ పార్టీ ఖేడ్ టౌన్ అధ్యక్షులు నగేష్ సెట్, ఏపిజె అబ్దుల్ కలం ఫౌండేషన్ చైర్మన్ మొహమ్మద్ వాహబ్ పటేల్, కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ సర్పంచ్ వెంకట్ నాయక్, శంకర్, సద్దం, దుర్గ గౌడ్, నాగల్ గిద్ద మండలం బిఆర్ఎస్ యువనాయకులు సల్మాన్ మరియు చిరు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మరియు జడ్పీటీసీ రవీందర్ మాట్లాడుతు కలలు కనండి, వాటిని సాకారం చేసుకోండి అని యువతకు నిరంతరం స్ఫూర్తినిచ్చిన మహనీయుడు, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి సందర్భంగా వారికి ఇవే మా యొక్క ఘన నివాళులు అని కొనియాడారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలి...




- మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు
- 48 నుంచి 72 గంటల వ్యవధిలో రైతుల ఖాతాలో ధాన్యం సొమ్ము జమ
- 8342 కొనుగోలు కేంద్రాల ద్వారా 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం
- ప్రణాళికాబద్ధంగా వరి కోతలు జరిగేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి
- ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు

**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం, :**స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఏ రాష్ట్రం చేయని విధంగా రికార్డు స్థాయిలో వానాకాలం పంట కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు హైదరాబాద్ నుంచి వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశ చరిత్రలో అత్యధికంగా వరి పంట సాగు విస్తీర్ణం ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు. రాబోయే వానా కాలం అత్యధికంగా పంట కొనుగోలు తెలంగాణ రాష్ట్రం చేయబోతుందని, దీనికి అవసరమైన ఏర్పాట్లు కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలని అన్నారు.

గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ధాన్యం రవాణా కాంట్రాక్ట్ ఖరారు చేసే ముందు సరిపడ వాహనాలు సరఫరా చేసేందుకు అర్హత ఉందో లేదో ఒకటికి రెండు సార్లు పరిశీలించాలని మంత్రి సూచించారు. జిల్లాలో వరి కోతలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ప్రారంభించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్ఫాలిన్ కవర్లు, గన్నిబ్యాగులు, వెయింగ్, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని, కొనుగోలు సిబ్బందికి అవసరమైన మేర శిక్షణ అందించాలని అన్నారు.

కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదురు చూసే పరిస్థితి రాకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలు ట్యాబ్ ఎంట్రీ జరిగేలా సిబ్బంది నియమించుకోవాలని, 2025 వానాకాలం సీజన్ నందు ధాన్యం డబ్బులు 48 నుంచి 72 గంటలలోగా రైతుల ఖాతాలలో జమ చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు బాగా జరుగుతుందని ప్రభుత్వానికి మంచి పేరు ఉందని, గత రెండు సంవత్సరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత సీజన్ మరింత మెరుగ్గా ధాన్యం కొనుగోలు చేసేందుకు కలెక్టర్లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలను వరి కోతల కంటే ముందుగానే ప్రారంభించాలని అన్నారు. దీపావళి తర్వాత వరి కోతలు వేగం కానున్న నేపథ్యంలో జిల్లా గన్ని బ్యాగులు, ధాన్యం రవాణా ఏర్పాట్లు, ధాన్యం సెంటర్ లలో ఇన్ ఫ్రా సౌకర్యాల కల్పన చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రమ పద్ధతిలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చేలా చూడాలని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు క్రమ పద్ధతిలో జరిగేలా జిల్లాల్లో ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని అన్నారు.

2025 వానాకాలంలో మన దగ్గర 66 లక్షల 80 వేల ఎకరాల్లో వరి పంట సాగు జరుగుతోందని, కోటి 48 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనాతో కొనుగోలుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 80 లక్షల మెట్రిక్ టన్నుల (40 లక్షల సన్న రకం, 40 లక్షల దొడ్డు రకం రకం) ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.

ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఒకే చోట కొనుగోలు చేస్తే రైతులకు స్పష్టంగా తెలిసేలా ప్రత్యేక కౌంటర్లు పెట్టాలని, సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేర్వేరుగా రవాణా చేయాలని అన్నారు.

వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం సమయంలో స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, ప్రోటోకాల్ నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూడాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని 5 వ్యవసాయ మార్కెట్ యార్డుల వద్ద డ్రైయర్ లను ఏర్పాటు చేయాలని, అందుబాటులో ఉన్న మ్యానువల్ ప్యాడీ క్లీనర్లను కొనుగోలు కేంద్రాలకు కేటాయించాలని అన్నారు. టార్ఫాలిన్ కవర్లు ప్రతి కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో పెట్టాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఉన్న గ్రామ పరిపాలన అధికారులకు కొనుగోలు కేంద్రాల వద్ద విధులు కేటాయించాలని, దీనికి సంబంధించి ప్రొసిడింగ్స్ జారీ చేయాలని, గ్రామ పాలన అధికారుల ద్వారానే రిపోర్ట్ సేకరణ ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులను ముందస్తుగానే అందుబాటులో ఉంచాలని, 10 లక్షల గన్ని బ్యాగుల అదనపు కేటాయింపుల కోసం ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు వచ్చినా అధికారులు తన దృష్టికి తీసుకొని రావాలని, ధాన్యం కొనుగోలు వివరాలు ట్యాబ్ ఎంట్రీ త్వరగా జరగాలని, రైస్ మిల్లుల, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర హమాలీలు అందు బాటులో ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ప్రతిరోజు క్షేత్ర స్థాయి పురోగతి వివరాల రిపోర్టు రూపంలో అందించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో డీఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చర్ల సి హెచ్ సి లో మొదలైన సిజేరియన్ ఆపరేషన్లు.



- హర్షం వ్యక్తం చేస్తున్న చర్ల ప్రజలు.
- సిబ్బంది ని అభినందించిన ఎం ఎల్ ఏ డాక్టర్ తెల్లం వెంకటరావు,
- జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 15,**భద్రాద్రి జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో సైతం వైద్య సదుపాయాలు బలోపేతం అవుతున్నాయి. జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్ ప్రత్యేక దృష్టి డీసీ హెచ్ ఎస్ రవి బాబు చొరవ కలగలిపి జిల్లాలోని వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రులలో ఆశించిన స్థాయిలో సేవలు అందుతున్నాయి .జిల్లాలోని మారుమూల ప్రాంతమైన చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. గత కొన్నాళ్ళుగా ప్రాథమిక వైద్యానికే పరిమితమైనా వైద్య సదుపాయాలు నేడు స్పెషాలిటీ వైద్య సేవలను సైతం అందుబాటులోకి వచ్చింది.ఎం ఎల్ ఏ చొరవతో ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అదనపు ప్రోత్సాహాలు ప్రకటించి గర్భిణి స్త్రీల ఆరోగ్య రీత్యా ఒక ప్రసూతి వైద్యురాలు,ఒక పిల్లల వైద్య నిపుణుడు,ఒక మత్తు వైద్యుడు ని నియమించారు.ఈ నియామకంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు ప్రత్యేక చొరవ చూపి వైద్యులను పది రోజుల క్రితం నియమించారు.ఈ క్రమం లో నేడు చర్ల సి హెచ్ సి లో మొదటి సీజేరియన్ ఆపరేషన్ జరిగింది. చర్ల మండలం కొత్తూరు గ్రామం కి చెందిన తన్నీరు రాజేశ్వరి మొదటి కాన్పు కోసం రాగా సుఖప్రసవం కోసం ప్రయత్నం చేసి కాన్పు చేయలేని పరిస్థితిలో తల్లి బిడ్డ క్షేమం కోసం ఎమర్జెన్సీ ఆపరేషన్ చేసి పండంటి రెండు కేజీల మగ బిడ్డకి ఊపిరిపోశారు. గతం లో ప్రసూతి సేవల కోసం అరవై కిలోమీటర్ల దూరంలో భద్రాచలం వెళ్లే పరిస్థితులు ఉండేవి. కానీ ఏజెన్సీ లో ని చర్ల లో సైతం ప్రసూతి సేవలను అందుబాటులో తెచ్చిన ఎం ఎల్ ఏ తెల్లం వేంకట రావు ,కలెక్టర్ జితేష్ పాటిల్,డి సి హెచ్ ఎస్ రవి బాబు లకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాయి వర్ధన్ కృతజ్ఞతలు తెలిపారు.ఆసుపత్రిలో లో అందుతున్న స్పెషాలిటీ సేవల పట్ల చర్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆపరేషన్ లో ప్రసూతి వైద్యురాలు శ్రావణి,పిల్లల వైద్యులు రవి కుమార్ , మత్తు వైద్యుడు శివ రామ కృష్ణ , నర్సింగ్ ఆఫీసర్ ఝాన్సీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరం మెడిసిటీ హాస్పిటల్, వారి ఆధ్వర్యంలో

**అక్టోబర్ 15 (సీ కే న్యూస్) చేగుంట**
17-10-2025 శుక్రవారం రోజున చేగుంట లోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం మెదక్ రోడ్డు దగ్గర ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడును.

ఈ వైద్య శిభిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు చెవి,ముక్కు,గొంతు,
వరిబీజము,బీజకుట్టు,గడ్డలు,కనథులు,థైరాయిడ్
గడ్డలు,గర్భసంచికి సంబంధించిన సమస్యలు,కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు,చర్మ సమస్యలు,మోకాళ్ళ నొప్పులు,నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు కూడా చూడబడును.మందులు ఉచితంగా పంపిణీ చేయబడును.ఇట్టి అవకాశాన్ని చేగుంట పరిసర ప్రాంత, ప్రజలు సద్వినియోగం చేసుకోవలసిందిగా మనవి.

ఆధార్ కార్డు మరియు ఫోన్ నంబర్ తప్పకుండ తీసుకు రాగలరు.

ఇట్లు
మెడిసిటీ హాస్పిటల్, ఘనపూర్,
మేడ్చల్‌జి
కుమార్‌జి
9908579194
నాగార్జున
8186950024
సునీల్
9133490570

# అదృశ్యమైన వ్యక్తీ చెరువులో శవమైన, యువకుడు

**అక్టోబర్ 15 (సీ కే న్యూస్) చేగుంట /**ఇంటి నుంచి వెళ్లిన యువకుడు అదృశ్యమైన చెరువులో శవమై తేలిన ఘటన, వివరాల ప్రకారం చేగుంట మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ఎరుకల ప్రవీణ్ (30) సోమవారం నుంచి కనిపించకుండా పోయాడు. మంగళవారం నాడు ప్రవీణ్ భార్య ఎరుకల కావేరి స్థానిక చేగుంట పోలీస్ స్టేషన్లో తన భర్త కనిపించడం లేదని పిర్యాదు చేయగా, అనంతరం పోలీసులు మిస్సింగ్ కేసు గా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు, బుధవారం నాడు ఉదయం స్థానిక అబ్బానా కుంట చెరువులో శవమైన కనిపించాడు, ఎరుకల ప్రవీణ్ మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ప్రవీణ్ మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మరణించిన వ్యక్తి, ప్రవీణ్ కు, భార్య కావేరి ఒక కుమార్తె ఒక కుమారుడు ఉన్నారు,



# ఆర్థిక మంత్రి ఇలాకలో ఆకలి పోరాటం......



- గిరిజన కార్మికుల సమస్యలు పట్టని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి,యంఎల్ఏలు....!
- ఉధృతం అవుతున్న హాస్టల్ డైలీ వేజ్ కార్మికుల సమ్మె......
- 72 గంటల ధర్నాతో దిగి రాకపోతే ప్రజాప్రతినిధులను ఊర్లోకి రానివ్వం.....!
- సిఐటియు
- గిరిజన కార్మికులకు పెరుగుతున్న ప్రజాసంఘాల మద్దతు.....

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 15,** భద్రాచలందతెలంగాణ రాష్ట్ర ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ఇలాకాలోని గిరిజన కార్మికుల ఆకలి పోరాటం 34రోజులుగా కొనసాగుతుంది. ఎండనక వాననక ఆడ మగ తేడా లేకుండా రోడ్డుపైనే వంటావార్పు చేసి చలిలోనే నిద్రిస్తూ 72 గంటలుగా ధర్నా చేస్తున్న పక్కనే ఉన్న గిరిజన శాఖ సంక్షేమ మంత్రికి గిరిజన కార్మికుల ఆకలి కేకలు వినిపించడం లేదు. చదువుకోవాల్సిన చిన్నారి చేతులు పోయిల దగ్గర మగ్గిపోతున్న పాఠాలు చెప్పాల్సిన పంతులు వంట పాత్రను శుభ్రం చేస్తున్న ప్రభుత్వ పెద్దలు కరుణించడం లేదు. కార్మికుల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ పెద్దలు 33 రోజులగా ఆశ్రమ హాస్టల్ డైలీ వెజ్ కార్మికుల పోరాటం వైపు తొంగి చూడకపోగా మాకేం పట్టినట్టు వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఆ కార్మికులు చేస్తున్న పోరాటం అంతకంతకు ఉధృతం అవుతుందని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పటి వరకు ఏ రాష్ట్ర చరిత్ర చూసిన కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వాలు అవకాశం ఉంటే జీతాలు పెంచుతాయి లేకపోతే యధావిధిగా కొనసాగిస్తాయి అంతేగాని తెలంగాణ రాష్ట్రంలో మార్పు తెస్తామని ప్రగంబలు పలికి అధికారానికి ఎక్కిన కాంగ్రెస్ పాలకులు మాత్రం దీనికి విరుద్ధంగా దొంగ జీవోలను తీసుకువచ్చి అప్పటి వరకు ఇస్తున్న జీతాలను తగ్గించి విద్యార్థులకు అన్నం వండి పెట్టే కార్మికులను పస్తులించే పరిస్థితికి తీసుకువస్తే జీతాలు పెంచక పోయినా పర్లేదు పర్వాలేదు పాత జీతాలు అయిన కొనసాగించండి మహాప్రభో అంటూ సమ్మె బాట పట్టిన కార్మికులు వర్షాన్ని చలిని సైతం లెక్కచేయకుండా 72 గంటల ధర్నా విజయవంతం చేశారు. బుధవారం 72 గంటల ధర్నాలో భాగంగా సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ ఆర్థిక శాఖ మంత్రి సొంత జిల్లాలోని కార్మికులు ఆకలి పోరాటం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. పక్కనే ఉన్న ములుగు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు ఆదివాసి మహిళల ఆకలి బాధలు కనిపించక పోవడం అని అన్నారు. 34 రోజుల సమ్మెతో పాటు చరిత్రలో ఎన్నడు లేని విధంగా 72 గంటల మహాధర్నా సైతం కార్మికుల ఐక్యంగా విజయవంతం చేశారని ఈ ధర్నాతోనైనా ప్రభుత్వ పెద్దలు దిగి రాకపోతే కలిసివచ్చే అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. గిరిజన కార్మికులే కదా ఏం చేస్తారులే అని ప్రభుత్వ పెద్దలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారి కండగా విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ప్రజాసంఘాల నాయకులు ఆ ప్రజా ప్రతితులను ఊర్లో కూడా తిరగనీయకుండా అడ్డుకుంటామని ఏజే రమేష్ స్పష్టం చేశారు.

**కార్మిక పోరాటానికి పెరుగుతున్న ప్రజాసంఘాల మద్దతు.....!**

సమ్మెకు 72 గంటల ధర్నాకు టీఎన్జీవో సంఘం భద్రాచలం శాఖ సంపూర్ణ మద్దతును ప్రకటించింది టీఎన్జీవో డివిజన్ అధ్యక్షులు దెక్క నరసింహారావు కార్యదర్శి బాలకృష్ణ ఆధ్వర్యంలో నాయకులు ఐటీడీఏ వద్ద సమ్మెకు మద్దతు పలికారు వేతనాలు తగ్గించటం చట్ట వ్యతిరేకమని దేశ చరిత్రలో ఇటువంటి దుర్మార్గం ఎప్పుడు జరగలేదని పేర్కొన్నారు ఏ ప్రభుత్వమైనా జీతం పెంచుతుంది గాని తగ్గించడం ఏమిటని విమర్శించారు హాస్టల్ వర్కర్ల సమ్మెకు తాము అండగా ఉంటామని టీఎన్జీవో నేతల ప్రకటించారు 72 గంటల మహా ధర్నాను చేపట్టిన గిరిజన కార్మికులకు వివిధ ప్రజా సంఘాల మద్దతు అంతకంతకు పెరుగుతుంది అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా పట్టణ నాయకులు గిరిజన కార్మికులకు సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఐదువ జిల్లా అధ్యక్షురాలు డి సీత లక్ష్మి మాట్లాడుతూ గిరిజన మహిళా కార్మికులు 33 రోజులుగా సమ్మె చేస్తున్న జిల్లాలోని ముగ్గురు మంత్రులు స్పందించకపోవడం దుర్మార్గమని కార్మికులకు అండగా ఐద్వా నిలుస్తుందని తెలిపారు. అనంతరం భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సమ్మెకు పూర్తి సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి ఎర్రం శెట్టి వెంకట రామారావు మాట్లాడుతూ డైలీ వెజ్ కార్మికుల తో కలిసి భవన నిర్మాణ కార్మికుల సైతం ప్రత్యక్ష ఉద్యమంలోకి వస్తామని హామీ ఇచ్చారు. 33 రోజులగా కార్మికుల సమ్మెలో ఉంటే విద్యార్థుల చదువులపై ప్రభుత్వం పెద్దలకు పట్టింపు లేదా అని ఆయన ప్రశ్నించారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు పోటీలు పడిప్రచారం చేసుకుంటున్నారే తప్ప గిరిజన కార్మికుల సమస్యలు పరిష్కరించేందు కు ఏమాత్రం ముందుకు రావడం లేదని అన్నారు. ఇకనైనా ప్రభుత్వ పెద్దలు దిగి రాకపోతే ఇతర సంఘాల మద్దతుతో ప్రజాప్రతినిధుల ఇండ్లను సైతం సీఐటీయూ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు. సమ్మెకు ఎల్ఐసి ఏఓఐ మద్దతు ప్రకటించింది ఏవోయి జాతీయ కోశాధికారి ఆర్కే చారి బ్రాంచ్ కార్యదర్శి సోయం జోగారావు ఆధ్వర్యంలో నాయకత్వం మద్దతు ప్రకటించారు గవర్నమెంట్ హాస్పిటల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సమ్మెకు మద్దతు ప్రకటించింది యూనియన్ కార్యదర్శి రమా ఆధ్వర్యంలో కమిటీ సభ్యులంతా పోరాటానికి అండగా ప్రకటించారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ తరఫున శివప్రశాంత్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాలంగి హరికృష్ణ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మద్దతు తెలియజేశారు ఎస్ఎఫ్ఐ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మూడు రోజులపాటు సమ్మెలోనే ఉంటూ కార్మికులకు అండగా నిలిచారు కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సిఐటియు నాయకులు నాగేశ్వరరావు హీరాలాల్ గిరి ఈశ్వర్ మంగి లాల్ జలంధర్ జయ కౌసల్య రామ కల మోహన్ అనంతరాములు నరసింహారావు వెంకటేశ్వర్లు పండ మంగమ్మ అజిత తదితరులతో పాటు వందలాది మంది హాస్టల్ వర్కర్లు పాల్గొన్నారు

## గ్రామాలలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ తో ప్రజలకు మరింత చేరువుగా సమాచారం.

- కలెక్టర్ జితేష్ వి పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 15,**
విద్యార్థులకు ప్రజలకు అటు గ్రామస్తులకు మరింత సమాచారం క్షణాలు తెలుసుకోవాలంటే ప్రతి గ్రామంలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్కు అందుబాటులోకి తీసుకురావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. బుధవారం కలెక్టరేట్లో ఇండియన్ టెలికం సర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి భాస్కర రావు బృందం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బిఎస్ఎన్ఎల్ నెట్వర్కు మరింతగా గ్రామాల్లోకి వెళ్లే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. మండలానికి పంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నుకొని నెట్వర్క్ ను మరింతగా ప్రజల్లోకి వెళ్లే విధంగా కృషి చేసి ప్రజలకు ప్రభుత్వ పథకాలను మరింత చేరువయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ప్రధానంగా యువత ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల కోసం ఎక్కడికో వెళ్ళకుండా చేతిలో మొబైల్ ఫోన్ నెట్వర్క్ ఉంటే దేశంలో జరిగే ప్రతి విషయాన్ని కరెంట్ అఫైర్స్ ను తెలుసుకునే అవకాశం ఉంటుందని తద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. పంచాయితీలలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ ను అందజేసి ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి వెళ్లే విధంగా తగు ఏర్పాటు చేయాలన్నారు. తొలుత కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఐటిఎస్ డైరెక్టర్ ఎం అరవింద్, ఐ టి ఎస్ అసిస్టెంట్ డైరెక్టర్ జి గణేష్ కుమార్, ఏటీఎం జి సుభాష్, ఎస్ డి ఈ సక్రు, ఎంఆర్డివి శివరాంజి పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడు పోటీలో రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ

- అబ్జర్వర్ జాన్సన్ అబ్రహం కి అప్లికేషన్ అందజేత
- సంఘటన్ శ్రీజన్ అభియాన్ డీసీసీ నియామక ప్రక్రియలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 15,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం కొత్తగూడెం క్లబ్ నందు ఏర్పాట్ చేసిన సమావేశం కి ముఖ్య అతిధులుగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఏఐసీసీ అబ్జర్వర్ జాన్సన్ అబ్రహాం ప్రస్తుతం ఏఐసీసీ సెక్రటరీ పిసిసి ద్వారా నియమించ బడిన అబ్జర్వేషన్ కార్యవర్గ సభ్యులు సుబ్బారావు, నాగేంద్ర రెడ్డి, డిసిసి అధ్యక్షులు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మెన్ పొదెం వీరయ్య పాల్గొన్నారుఈ కార్యక్రమములో రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ డిసిసి అధ్యక్షుడు బరిలో పోటీ చేయడం జరిగింది ఏడవల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేశాను అధికారంలో లేనప్పుడు అధికార బి.ఆర్.యస్ పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన నాపై ఎన్ని కేసులు పెట్టిన బయటపడకుండా కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించాను,ఏఐసీసీ,పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్క కార్యక్రమాన్ని నా భుజస్కందాలపై వేసుకొని ముందుకు తీసుకొని వెళ్ళాను,అనేకమైన ధర్నాలు,రాస్తా రోకోలు భారీగా నాయకులను, కార్యకర్తను కూడగట్టుకొని చేశాను అనేక దీక్ష కార్యక్రమాలు ఏర్పాట్ చేశాను బి.ఆర్.యస్ పార్టీ నాయకులకు నిద్ర లేకుండా వారి గుండెల్లో నిద్రపోయాను,వారు అనాడు నామీద దాదాపు పది కేసులు నమోదు చేయగా ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నాను, సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యధిక సభ్యత్వ నమోదు కార్యక్రమము నిర్వహించి ఆనాటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి పది లక్షల రూపాయలు అందజేశాను,రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కి నియోజకవర్గం నుండి భారీగా జన సమీకరణ చేసి కార్యక్రమము విజయవంతం అవడంలో నావంతు కృషి చేశాను, హుజూర్ నగర్,మునుగోడు ఉప ఎన్నికలలో అబ్జర్వగా వెళ్లి నెల రోజులు అక్కడే ఉండి బి.ఆర్.యస్ పార్టీకి చెమటలు పట్టే విధంగా క్యాంపింగ్ నిర్వహించాను,జిల్లా లో పార్లమెంట్ ఎన్నికల్లో అరవై అయిదు వేల ఓట్లు కేవలం కొత్తగూడెం నుండి వేయించడం లో కీలక పాత్ర పోషించాను,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ప్రతి ఒక్క నరియోజకవర్గం లో నాకు అంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ప్రతి ఒక్కరితో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి కావున అధిష్టానం నిను కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవను గుర్తించి నాకు డిసిసి అధ్యక్షుడు పదవి ఇవ్వాలని ఏడవల్లి కృష్ణ తెలిపారు

## భద్రాద్రి జిల్లా ను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

- జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో నెల రోజుల పాటు చైతన్యం పేరుతో పలు కార్యక్రమాలను చేపడుతున్నాం.
- ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 15,**జిల్లాలో మాదక ద్రవ్యాల సమూల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు భాద్యతను నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. చైతన్యం పేరుతో బుధవారం నుండి నవంబర్ 15వ తేదీ వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మాలన కోసం వివిధ రకాల అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగానే బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చైతన్యం పోస్టర్లను విడుదల చేశారు. ఈ నెల రోజుల పాటు జిల్లా పోలీసులు చేపట్టే కార్యక్రమాలలో ప్రజలు కూడా భాగస్వాములై తమ వంతు భాద్యతగా సహకారం అందించాలని కోరారు. మత్తుకు బానిసలుగా మారిన యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, వారిలో చైతన్యం నింపేందుకే ప్రత్యేకంగా ఈ కార్యమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలోని గంజాయి హాట్స్పాట్స్ లో నిత్యం తనిఖీలు చేపట్టడం,ఎవరైనా మత్తు పదార్థాలను సేవిస్తూ పట్టుబడితే వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం,వాహన తనిఖీలు వంటి కార్యక్రమాలను ఒక ప్రణాళిక ప్రకారం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా నిషేదిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ, విక్రయిస్తున్నట్లు గానీ, సేవిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే పోలీసు వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు.

చైతన్యం పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సీసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఎస్సైలు ప్రవీణ్,రామారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మోకాలడ్డుతున్న మోడీ...




- చట్టసభలు, తెలంగాణ ప్రజలు ఆమోదిస్తే కేంద్రానికి అభ్యంతరమేంటి...
- 42శాతం రిజర్వేషన్లపై రాజకీయం చేయొద్దు...
- 18న జరిగే బంద్'కు సంపూర్ణంగా బలపరుస్తున్నాం...
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా...
- బిసిహెచ్ఎస్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో నిరసన...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 15,**తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలును కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మోకాలడ్డుతోందని, రిజర్వేషన్ల అంశంపై కేంద్రం రాజకీయాలు చేయడం సరైంది కాదని, ఇలాంటి చర్యలు బిసిల పట్ల కేంద్రానికున్న వ్యతిరేక వైఖరి బహిర్గతమవుతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ అనుబంధ బిసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం బిసిహెచ్ఎస్, సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండు సెంటర్లో నిరసన తెలిపారు. కేంద్రం తీరుకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ తెలంగాణ ఉభయ సభలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించి గవర్నరుకు ఆమోదానికి పంపారని, ఈ బిల్లును ఆమోదించి ఆర్డినెన్సు ఇవ్వకుండా మోడీ ప్రభుత్వం తొక్కి పట్టిందని ఆరోపించారు. చట్టసభలు, అన్నివర్గాల ప్రజలు కూడా విస్తృతంగా మద్దతు తెలిపారని,ఇంత స్పష్టమైన ప్రజాభిప్రాయాన్ని కేంద్రం పట్టించుకోకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. బీసీ వర్గాలకు న్యాయం చేయడంలో మోడీ ప్రభుత్వం వెనుకడుగు వేస్తోందని, బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని అన్నారు. బీసీల అభ్యున్నతి దేశ ప్రగతికి కీలకమని ఆయన స్పష్టం చేశారు. 42 శాతం రిజర్వేషన్ల అంశంపై రాజకీయ లాభనష్టాల కోసం ఆటలు ఆడకూడదని హెచ్చరించారు. రిజర్వేషన్ల బిల్లునుచట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీల హక్కులను కాపాడే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని, బీసీల హక్కుల కోసం సిపిఐ మరింత బలమైన ఉద్యమాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలను రాజకీయంగా విభజించే కుట్రలను తిప్పికొడతామని హెచ్చరించారు. బిసి జేఏసీ తలపెట్టిన అక్టోబర్ 18 రాష్ట్రవ్యాప్త బంద్ను సిపిఐ సంపూర్ణంగా బలపరుస్తుందని ప్రకటించారు. బందులో అన్ని ప్రజాసంఘాలు, కార్మిక, రైతు, విద్యార్థి సంఘాలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు దీటి లక్ష్మీపతి, భూక్యా శ్రీనివాస్, గుత్తుల సత్యనారాయణ, నాయకులు చింతాల రాజు, గుత్తుల శ్రీనివాస్, రాంబాబు, యూసుఫ్, సత్యనారాయణాచారి, బోయిన విజయ్ కుమార్, ఏ లక్ష్మీనారాయణ, బత్తుల సురేష్, జహీర్, కుసపాటి శ్రీను, బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పొగాకు నియంత్రణ సూపర్వైజర్ విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం నారాయణఖేడ్ పట్టణంలో మరియు వివిధ చౌరస్తాలో టొబాకో యూత్ క్యాంపెయిన్ ప్రారంభించారు. యువతను లక్ష్యంగా చేసుకుని 60 రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పొగాకు ఉత్పత్తులైన గుట్కా కైని, జర్దా సిగరెట్, చుట్ట, బీడీ, పాన్ మసాలాలు వినియోగించడం ద్వారా నోరు, గొంతు, ప్రేగు, ఊపిరితిత్తులు, గుండె క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పొగాకు ఉత్పత్తులను వినియోగించకూడదని సూచించారు. ర్యాలీ అనంతరం కాలనీ కూడలిలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలోపొగాకు నియంత్రణ సూపర్వైజర్ విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక మాజీ

అక్టోబర్ 15 సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.

సభ్యులు,ప్రజా ప్రతినిధులు.వివిధ గ్రామాల నాయకులు, పోలీసు సిబ్బంది , మరియు ఇతరులుపాల్గొన్నారు




## రౌడీషీటర్లు గా నమోదు అయిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చిన చింతకాని పోలీసులు



**సి. కె న్యూస్, చింతకాని ప్రతినిధి:** చింతకాని మండల పరిధిలో పోలీస్ స్టేషన్ నందు నమోదైన రౌడీషీటర్లను పోలీస్ స్టేషన్ కు పిలిచి సత్ప్రవర్తనతో ఉంటూ ఎటువంటి నేరాలు చేయకుండా ఉండాలని రాబోవు ఎలక్షన్ లో కూడా సత్ప్రవర్తనతో ఉండాలని వారిని హెచ్చరిస్తూ కౌన్సెలింగ్ చేయడం జరిగింది.

# కూరెళ్ళ నుండి రాఘవపురం వెళ్లే కల్వర్టును హై లెవెల్ బ్రిడ్జ్ గా మార్చాలి

గద్దం వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** :కూరెళ్ళ నుండి రాఘవపురం, నర్సాపురం వెళ్లే ప్రధాన రహదారి కల్వర్టును హైలెవెల్ బ్రిడ్జిగా మార్చాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గద్దం వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం కూరేళ్ల గ్రామంలో ఉన్న కల్వర్టును డివైఎఫ్ఐ మరియు ఇతర ప్రజా సంఘాలతో పరిశీలన చేసి అనంతరం వారు మాట్లాడుతూ
ప్రధానంగా కూరెల్ల గ్రామం నుండి రాఘవాపురం నర్సాపురం గ్రామాలకు వెళ్లడానికి ప్రధాన రహదారిగా కల్వర్టు ఉన్నది కానీ చిన్నపాటి వర్షానికి కల్వర్టు మొత్తం గుంతల మయంగా మారి పైనుండి వర్షపు నీరు, మొగుళ్ళ చెరువు, ఎల్లమ్మ చెరువు నీరు కాలువ నీరు, పోవడం మూలంగా కల్వర్టు మొత్తం ధ్వంసం అయ్యి అనేక ప్రమాదాలకు కారణమయ్యింది రాఘవపురం నరసాపురం గ్రామాల నుండి విద్యార్థులు ప్రజలు వ్యాపారస్తులు ఎడ్లవారిగూడెం మరియు పరిసర ప్రాంత రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. మొన్న కురిసిన వర్షానికి రెండు రోజులు రాకపోకలకు ఇబ్బంది జరిగింది. అదేవిధంగా విద్యార్థులు పాఠశాలలకు చదువులకు దూరమై రైతులు పంట పొలాలకు దూరమై జీవాలు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో స్థానిక శాసనసభ్యులు హామీ ఇచ్చిన ఇప్పటివరకు ఇచ్చిన హామీని నెరవేర్చిన దాఖలాలు లేవని వారన్నారు. స్థానిక శాసనసభ్యులు పరిశీలనకే పరిమితమయ్యారు తప్ప ప్రత్యామ్నాయ పనుల కోసం ఎలాంటి శ్రద్ధ చూపలేదని వారు అన్నారు. వెంటనే కూరెళ్ళ నుండి నర్సాపురం, రాఘవపురం కల్వర్టును హైలైవెల్ బ్రిడ్జిగా మార్చి రైతుల విద్యార్థుల ప్రజల ఇబ్బందులు తీర్చాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, సీనియర్ నాయకులు భాషాబోయిన రాములు, బండా బీరయ్య, నాయకులు గద్దం నాగేష్, ఏళ్లంకి స్వామి, వెంకటయ్య, బండ శివయ్య, నిమ్మల సత్తయ్య, మహేష్, మేకల పాండు తదితరులు పాల్గొన్నారు.

వందనాలతో వేముల బిక్షం

# బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ కి చిత్తశుద్ధి లేదు

- అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్
- బి. వెంకట్
- జీఎస్టీని రద్దు చేయాలి - విద్యుత్ ప్రైవేటీకరణ ప్రజావ్యతిరేకం
- రైతులకు ఎంఎస్పీ ప్రకటించాలంటూ కేంద్రాన్ని డిమాండ్




**సీకే న్యూస్ ప్రతినిధి అక్టోబర్15 బాదావత్ హాథిరాం నాయక్** :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు, మండలం
అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి. వెంకట్ జూలూరుపాడు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన సిపిఎం నాయకుడు, ఏసిపి సభ్యుడు విష్ణుమూర్తి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. విష్ణుమూర్తి తన చిన్ననాటి మిత్రుడని, ఆయన మరణం పార్టీకి, ప్రజా ఉద్యమానికి తీరని లోటని వెంకట్ పేర్కొన్నారు.

1)బీసీ రిజర్వేషన్ బిల్లు ఎందుకు ఆమోదించరు?
తదనంతరం సిపిఎం కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ ు "బీసీలకు రిజర్వేషన్లు పెంచడంలో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదు. తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్ ప్రతిపాదన వచ్చినా, పార్లమెంట్‌లో చట్టం చేయకుండా మోడీ ప్రభుత్వం అడ్డుపడుతోంది. బీజేపీ నిజంగా బీసీల పక్షాన ఉంటే రాబోయే పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలి" అని బి. వెంకట్ డిమాండ్ చేశారు.

2)జీఎస్టీ ప్రజలపై భారమయ్యింది
జీఎస్టీ వ్యవస్థ వల్ల ప్రజలపై పన్ను భారం పెరిగిందని, బీజేపీ ప్రభుత్వం "స్లాబులు తగ్గించాం" అనే పేరుతో ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. "జీఎస్టీని రెండు స్లాబులుగా కుదించామని చెబుతున్నారు కానీ అసలు భారమే తగ్గలేదు. ప్రజల పక్షపాత దృష్టి ఉంటే మొత్తం జీఎస్టీనే ఎత్తివేయాలి" అని ఆయన అన్నారు.

3)విద్యుత్ రంగం ప్రైవేటీకరణ కుట్రలి
విద్యుత్ రెగ్యులేటరీ బిల్లుతో దేశంలోని విద్యుత్ రంగాన్ని పూర్తిగా ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వాలని కేంద్రం కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. "అంబానీలు, ఆదానీలకు దేశ సంపదను అప్పగించే ప్రయత్నం ఇది. సామాన్య ప్రజలకు లభిస్తున్న ఉచిత విద్యుత్తును తొలగించడమే ఈ బిల్లుతో అసలు ఉద్దేశం" అని తెలిపారు.

4)ఉపాధి హామీకి నిధులు పెంచాలి
ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కేటాయింపులు తగ్గించడం వల్ల గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నిరుద్యోగం పెరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "గ్రామీణ ప్రాంతాలకు నిధులు పెంచితే ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది, పరిశ్రమలకు ఉత్సాహం వస్తుంది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించాలి" అని డిమాండ్ చేశారు.

5)రైతాంగాన్ని దెబ్బతీసే విధానాలు
రైతులకు యూరియా కొరతను కేంద్రం కావాలనే సృష్టిస్తోందని ఆయన ఆరోపిస్తూ, "రైతులు భూమి నుండి దూరమయ్యేలా చేయడం లక్ష్యం. పంటలకు కనీస మద్దతు ధర ప్రకటిస్తేనే వ్యవసాయం నిలదొక్కుకుంటుంది" అన్నారు.

6) నవంబర్ 26న దేశవ్యాప్త నిరసనలు
నవంబర్ 26న దేశవ్యాప్తంగా 700 జిల్లాల్లో ఉపాధి, జీఎస్టీ రద్దు, రైతు ఎంఎస్పీ, విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా భారీ నిరసన దిగ్బంధాలు చేపడతామని ఆయన తెలిపారు. "ఈ కార్యక్రమాలను విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను బహిర్గతం చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యాసా నరేష్, కమిటీ సభ్యులు గార్లపాటి వెంకటి, వలమల్ల చందర్రావు, బోడ అభిమిత్ర, పార్టీ శాఖ కార్యదర్శి బొల్లి లక్ష్మయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లింగ సమానత్వం సంక్షేమం తిమ్మాపురం గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు

- తెలంగాణ కోఆర్డినేటర్ అర్కల శిరీష నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోని తిమ్మాపురం గ్రామంలో బాస్కో సేవా సమితి మరియు మంచి పరిసరాల విద్యాభివృద్ధి సంస్థ నీడ్స్ఆధ్వర్యంలో లింగ సమానత్వం సంక్షేమ పథకాలపై పై గ్రామ ప్రజలకు పురుషులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది తెలంగాణ కోఆర్డినేటర్ ఆర్కల శిరీష మరియు నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ లింగ సమానత్వం సాధించడానికి గ్రామ ప్రజలు పెద్దల పాత్ర కీలకం ఈ సమానత్వాన్ని సాధించడానికి ప్రజలు విద్య ఆర్థిక స్వేచ్ఛ సమాన అవకాశాలు పొందేలా చూడాలి అని అన్నారు విద్య మరియు ఆరోగ్య రంగాలలో సమాన అవకాశాలు కల్పించడంతోపాటు బాల్య వివాహాలు గృహింస సామాజిక సమస్యలకు సహాయపడుతున్నారని ఇంటి పనులలో స్త్రీలతో పురుషులు సమానంగా బాధ్యతలు పంచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ కోఆర్దినేటర్ అర్కల శిరీష నీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుకంటి శ్రీశైలం గ్రామ పంచాయతీ కార్యదర్శి సిహెచ్ జనరంజన్ కౌకుంట్ల మధుసూదన్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**అక్టోబర్ 15 (సీ కే న్యూస్) చేగుంట /** చేగుంట మండల కేంద్రానికి చెందిన వడ్డే యాదగిరి తల్లి మరణించిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యం ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ ఎర్ర యాదగిరి, టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీశైలం శ్రీనివాస్,నాయకులు సోమ సత్యనారాయణ, జర్నల్ సింగ్, సిరివెరి లక్ష్మి ,బయ్య నాగరాజు తదితరులు ఉన్నారు

# ఉపాధ్యాయులకు సృజనాత్మకత అవసరం: ఉమ్మడి ఖమ్మం ఆర్ సి ఓ సి హెచ్ రాంబాబు



**సి కె న్యూస్ ప్రతినిధి:** మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకులపాఠశాల రఘునాథపాలెం(బాలురు)లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న జి లివిన్ స్టన్ తయారుచేసిన సోషల్ స్టడీస్ మంత్లీ మ్యాగజిన్ నీ ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీ గురుకులాల ఆర్ సి ఓ రాంబాబు ఆవిష్కరించారు ఆయన మాట్లాడుతూ నేటి సోషల్ మీడియా యుగంలో ఉపాధ్యాయులకు సృజనాత్మకత అవసరమని అది బోధనలో సులభతరం చేస్తుందని విద్యార్థులని ఆకట్టుకుంటుందని అన్నారు. లివింగ్ మాట్లాడుతూ ఆర్ సి ఓ చేతుల మీద ఆవిష్కరించినందుకు సంతోషంగా ఉంది అని మరియు మ్యాగజిన్ తయారీ చేయటానికి నన్ను ప్రోత్సహించిన మా పాఠశాల ప్రిన్సిపాల్ రాము కి ఏటీపీ భాషా సార్ కి తోటి ఉపాధ్యాయుల అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాము పాల్గొన్నారు

# నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేత



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)అక్టోబర్ 15**:నిషేధిత జాబితా తమ భూములను నుంచి తొలగించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ ఆధ్వర్యంలో అల్లాపురం రైతులు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ పరిధిలోని సర్వేనెంబర్ 106లో అల్లాపురం రైతులకు పట్టా భూములున్నాయని, 2018లో రైతులకు పాస్ బుక్కులు ఇచ్చారని పేర్కొన్నారు. పట్టాదారు పాస్ బుక్కులు వచ్చి దాదాపు 8సంవత్సరాలు అవుతున్నా, అవసరమైన రైతులు తమ భూములను అమ్ముకోవడానికి వీలు లేకుండా నిషేధిత జాబితాలో చేర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేనెంబర్ 106ను పూర్తిస్థాయిలో సర్వే చేసి నిషేధిత జాబితా నుంచి తొలగించాలని విన్నవించారు. కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్, అల్లాపురం తాజా మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకుడు అర్ధ వెంకట్ రెడ్డిల ఆధ్వర్యంలో అల్లాపురం గ్రామ రైతులు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్ హనుమంతరావును కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఏడి, ఆర్డీవోలకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు స్పందిస్తూ రాచకొండ పరిధిలోని సర్వేనెంబర్ 106ను సర్వే నెంబర్ ను పూర్తిస్థాయిలో సర్వే చేయించి, రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వాళ్ళు అల్లాపురం గ్రామ రైతులు వరకాంతం రవీందర్ రెడ్డి, ముత్యాల కృష్ణారెడ్డి, సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, సింగిరెడ్డి జంగారెడ్డి, సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల ప్రతాపరెడ్డి, భూతం లింగస్వామి, భూతం యాదయ్య, బొడ్డు జంగయ్య తదితరులున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారి పర్యటన వివరాలు.

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
తేదీ: 16 - 10 -2025 గురువారం
1.ఉదయం 6:00 గంటలకు ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామంలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పాల్గొంటారు.
2.ఉదయం 10:00 గంటలకు ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామంలో %ూూజూ% ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు.
3.ఉదయం 10:30 నిమిషాలకు ఆత్మకూరు మండలం లింగరాజుపల్లి గ్రామంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, %ూూజూ% ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు..
4.ఉదయం 11:00 గంటలకు ఆత్మకూరు కూరేళ్ళ గ్రామంలో తడిసిన పంటలను పరిశీలించి, అనంతరం %ూూజూ% ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు..
5.మధ్యాహ్నం 12:00 గంటలకు ఆత్మకూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఫంక్షన్ హాల్లో అంగన్వాడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషక వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొంటారు.
తదుపరి వివరాలు పర్యటన అనంతరం



# కబడ్డీ పోటీల్లో సత్తా చాటిన శ్రీ గ్లోబల్ విద్యార్థినిలు

- సుస్మిత సారధ్యంలో కొనసాగిన విజయాల పరంపర...
- మండల స్థాయిలో మొదటి బహుమతి సాధించిన సుస్మిత జట్టు...
- పలువురు అభినందనలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీలో శ్రీ గ్లోబల్ విద్యార్థినిలు సత్తా చాటారు
మండల పరిధిలోనీ రామకృష్ణాపురం సెయింట్ థెరిసా పాఠశాలలో బుదవారం వైభవంగా మండల స్థాయి ఆటల పోటీలను ప్రారంభించారు ఈ క్రీడలను మండల విద్యాశాఖ అధికారి ఎస్ రామారావు జ్యోతిప్రజ్వలన చేశారు ఈ మండల స్థాయి క్రీడల్లో మండలంలోని ప్రభుత్వ , ప్రైవేటు, గురుకుల పాఠశాలలు సంబంధించిన విద్యార్థినిలు ఈ క్రీడల్లో పాల్గొన్నారు కబడ్డీ బాలికల పోటీలో అండర్ 17 బాలికలకు కబడ్డీ మొదటి బహుమతి శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థినిలు గార్లపాటి సుస్మిత సారధ్యంలో కబడ్డీ పోటీల్లో విజయం పరంపర కొనసాగించి మొదటి బహుమతిని సాధించారు రెండో బహుమతి జడ్పిహెచ్ఎస్ లచ్చగూడెం,అదేవిధంగా అండర్ 14 బాలికల కబడ్డీ మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ పందిళ్ళపల్లి, రెండో బహుమతి శ్రీ గ్లోబల్ హైస్కూల్ . ఖో ఖో బాలికలు అండర్ 17 జడ్పీహెచ్ఎస్ కోదుమూరు కేజీబీవీ చింతకాని, అండర్ 14 బాలికలు జడ్పీహెచ్ఎస్ కోదుమూరు కేజీబీవీ చింతకాని, వాలీబాల్ విభాగంలో అండర్ 17 కేజీబీవీ చింతకాని, జడ్.పి.హెచ్.ఎస్ రామకృష్ణాపురం, అండర్ 14 కేజీబీవీ చింతకాని, జడ్.పి.హెచ్.ఎస్ కోదుమూరు సాధించడం జరిగింది. ఈ పోటీలకు కన్వీనర్ గా స్టీఫెన్ వ్యవహరించరు క్రీడలకు ప్రిన్సిపల్ సంతోష్, మండల సెక్రెటరీ సిహెచ్ కృష్ణయ్య, పీడీలు పూనాటి వెంకటేశ్వర్లు, జి. సైదేశ్వరరావు, వి. కృష్ణారావు, జి. నాగేశ్వరరావు, జి. వెంకటేశ్వర్లు ,ఈశ్వరి ఎం, సుధాకర్ మండలంలోని వివిధ పీడీలు సహాయ సహకారాలు అందించారు. ఈ మండల స్థాయి పాఠశాల క్రీడల్లో రాణించినటువంటి శ్రీ గ్లోబల్ హై స్కూల్ లో సీనియర్ బాలికల కబడ్డీ విభాగంలో మొదటి బహుమతి అందుకున్న సుస్మిత జట్టును, బాలికల కబడ్డీ జూనియర్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఇనుకుల్ల దివాకర్ రెడ్డి, పలువురు ప్రముఖులు , మేధావులు,ఉపాధ్యాయలు , ఉపాధ్యాయినీయులు తదితరులు అభినందించారు

# చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పత్తి రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలి
- సిసిఐకి నేరుగా పత్తి విక్రయించడం ద్వారా మద్దతు ధర
- వానాకాలం పంటల కనీస మద్దతు ధరపై గోడప్రతులు, కర పత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** జిల్లాలో రైతులు పండించిన చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి బుధవారం వానాకాలం పంటల కనీస మద్దతు ధరపై గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన పంటలకు సంబంధించిన మద్దతు ధరలను ప్రకటించిందని అన్నారు. ప్రతి క్వింటాల్ గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2389 రూపాయలతో పాటు 500 బోనస్, సాధారణ రకం ధాన్యానికి 2369, పత్తి (పొడవు గింజ) 8110, పత్తి (మధ్యస్థ గింజ) 7710 రూపాయలు, మొక్కజొన్నకు 2400 రూపాయలు, కందులకు 8 వేలు, పెసలకు 8768, వేరుశనగ కాయలకు 7263, మినుములు 7800 రూపాయలకు, పొద్దు తిరుగుడుకు 7721, సోయాబీన్ కు 5328, నువ్వులకు 9846, సజ్జలు 2775, రాగులకు 4886 రూపాయలు మద్దతు ధర నిర్ణయించారని అన్నారు.

రైతులు స్థానిక మార్కెట్ యార్డులో తమ పంటను కనీస మద్దతు ధరకు విక్రయించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నామని, సన్న రకం ధాన్యం కు రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ కూడా అందిస్తుందని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు.

సీసీఐ కేంద్రాల ద్వారా పత్తిని విక్రయించి మద్దతు ధరను రైతులు పొందాలని అన్నారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ డౌన్ లోడ్ చేసుకోని పత్తి విక్రయానికి నేరుగా స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని అన్నారు. పత్తి కొనుగోలు సంబంధిత సేవలకై 1800 599 5779 టోల్ ఫ్రీ నెంబర్ నందు సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా రవాణా అధికారి వెంకటరమణ, జిల్లా సహకార అధికారి గంగాధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు..



**జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ**

**కల్లూరు డివిజన్ పెనుబల్లి మండలం ఏరుగట్ల గ్రామంలో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండ మైజేషన్ ద్వారా అలాట్ చేసిన జిల్లా రెవెన్యూ అధికారిణి**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్-15 :** పారదర్శకంగా ఆన్ లైన్ ర్యాండమైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు కేటాయింపు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం కల్లూరు డివిజన్ పెనుబల్లి మండలం ఏరుగట్ల గ్రామంలో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండ మైజేషన్ ద్వారా అలాట్ చేసి జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ, డబల్ బెడ్ రూం అలాట్ మెంట్ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

కల్లూరు డివిజన్ పెనుబల్లి మండలం ఏరుగట్ల గ్రామంలో నిర్మించిన 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలోనే లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేశామని, ప్రస్తుతం ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ఏ లబ్ధిదారుడికి ఏ నెంబర్ ఇండ్లు కేటాయించాలనే అంశం పూర్తి పారదర్శకంగా ఎటువంటి పైరవీలు లేకుండా ఆన్ లైన్ ద్వారా కేటాయించామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఈ.డి.ఎం. దుర్గాప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, జి.పి.ఓ. ప్రవీణ్, అధికారులు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**- జిల్లాలోని రోడ్ల నిర్వహణపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,** క్రొత్తగా నిర్మిస్తున్న రోడ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేయడంతో పాటు, ఉన్న రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో రోడ్ల నిర్వహణపై రోడ్లు, భవనాల శాఖ, జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల వర్షాలకు రహదారులు చాలా చోట్ల దెబ్బతిన్నాయని అన్నారు. దెబ్బతిన్న రోడ్ల గుంతలు, చిన్న చిన్న మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు.

జిల్లా ప్రవేశం వద్ద నలువైపులా జిల్లాకు సంబంధించి నామ బోర్డులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కేంద్రం ప్రవేశం వద్ద రోడ్లు దెబ్బతిని ఉన్నాయని, నగర పరిధిలోని రోడ్ల నిర్వహణ నగరపాలక సంస్థ చేపడుతుండగా, ప్రారంభం వద్ద సంబంధిత శాఖలు రోడ్ల నిర్వహణ చేయాలని కలెక్టర్ అన్నారు. నగర ప్రవేశం వద్ద గ్రీనరీతో సుందరీకరణ పనులు చేయాలని అన్నారు.

జిల్లాలో రోడ్ల విస్తరణ, మరమ్మత్తులు, నూతన రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద పెండింగ్ వివరాలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అనుమతికి సమర్పించిన ప్రతిపాదనల స్థితిని తెలుసుకొని, అనుమతి పొందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రహదారి భద్రత అధికారులుగా మనపై ఉందని కలెక్టర్ అన్నారు. బైపాస్ బ్రిడ్జి వెడల్పుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అల్లిపురం, వెలుగుమట్ల తదితర ప్రదేశాల్లో విద్యుత్ స్తంభాల తరలింపు ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. మంజూరయిన రోడ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలన్నారు.

ఈ సమీక్షలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసాచారి, నేషనల్ హైవే పిడి రామాంజనేయ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ లు పవార్, తానేశ్వర్, నేషనల్ హైవే ఇఇ యుగంధర్, డిఇ లు, ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో మాగంటి సునీత గెలుపునే లక్ష్యంగా ఖమ్మం బి ఆర్ ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు విస్తృత ప్రచారం



**సికే న్యూస్ ప్రతినిధి:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గెలుపునే లక్ష్యంగా, వెంగళరావు నగర్, సిద్ధార్థ నగర్ పరిధిలోని 78 పోలింగ్ బూత్ ప్రాంతంలో పార్టీ కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

ప్రజలను ఉద్దేశించి కారు గుర్తుపై ఓటు వేసి ఘన విజయం సాధించగలరని కోరుతూ ప్రచారం నిర్వహించిన ఖమ్మం బి ఆర్ ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు , స్థానిక బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజల్లో ఉత్సాహం నింపారు.

ప్రచారం సందర్భంగా స్వర్గీయ మాగంటి గోపీనాద్ ప్రజా సేవా కార్యక్రమాలను వివరించి, ఆయన చేపట్టిన అభివృద్ధి పథాన్ని కొనసాగించేందుకు శ్రీమతి సునీత ని గెలిపించాలని పిలుపునిచ్చారు.

"కారు గుర్తు..ఒకే ఓటు..అభివృద్ధి బాటలో జూబ్లీహిల్స్" అనే నినాదాలతో గళమెత్తారు. అదేవిధంగా, ప్రతి ఇంటికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ప్రతి ఒక్కరికి బాకీ పడిందని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను చాటిచెప్పుతూ "బాకీ కార్డులు"ను ఇంటింటికి పంపిణీ చేయడం ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించారు.

ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం ప్రతినిధులు, యువజన విభాగం కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అక్టోబర్ 17 లోగా దరఖాస్తులు సమర్పించాలి




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యాసంవత్సరానికి 5 నుండి 9 తరగతులలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అర్హులైన అభ్యర్థులు అక్టోబర్ 17 సాయంత్రం 5.00 గంటల లోగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జూనియర్ కళాశాల నందు దరఖాస్తులు సమరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

దరఖాస్తుతో చెల్లుబాటు అయ్యే కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు జతచేయాలని, గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు లక్షన్నర ఆదాయం, పట్టణ ప్రాంతంలో రెండు లక్షల ఆదాయం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులనీ, విటిజి సెట్ - 2025, బిఎల్ వి సెట్ - 2025 రాసిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, పరీక్ష రాయని అనాథలకు మొదట సీట్లు కేటాయించి మిగిలిన వారికి లాటరీ ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థుల ఎంపిక అక్టోబర్ 18న ఉదయం 11.00 గంటలకు టేకులపల్లి టీజీ.ఎస్డబ్ల్యూ. ఆర్.ఎస్. జూనియర్ కళాశాల, డైట్ కళాశాల దగ్గర జరుగుతుందని, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9000498046 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఓటు చోరీ తరహాలో చంద్రబాబుది క్రెడిట్ చోరీ

**హైదరాబాద్:సికె న్యూస్ ప్రతినిధి** ఇతరులు చేసిన పనికి క్రెడిట్ తీసుకోవడం చంద్రబాబుకు మొదటి నుంచీ అలవాటేనని, ఓటు చోరీ తరహాలో చంద్రబాబుది క్రెడిట్ చోరీ అని వైయస్ఆర్సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడూతు... అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని.. అది ఎవరి హయాంలో జరిగినా... అంతా నా వల్లే అనడం బాబుకు వెన్నతో పెట్టిన విద్య అని మండిపడ్డారు. వైయస్.జగన్ హయాంలోనే డేటా సెంటర్ కి శ్రీకారం చుట్టామన్న ఆయన.. కేవలం డేటా సెంటర్ వల్ల గరిష్టంగా ఉద్యోగాలు రావన్న ఉద్దేశ్యంతో వాటికి అనుబంధంగా ఐటీ పరిశ్రమలు కూడా ఏర్పాటుచేయాలన్న షరతులు కూడా విధించామన్నారు. టీడీపీ, చంద్రబాబు కంటే ముందు కూడా రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని గుర్తించుకోవాలని సూచించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

**నేదురుమల్లి హయాంలో హైటెక్ సిటీ...**

ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పుట్టక ముందు, తాను ముఖ్యమంత్రి కాకముందు ఎలాంటి అభివృద్ధి జరిగిందన్న విషయాన్ని మర్చిపోయి ఎక్కడ, ఏం జరిగినా అది నేను, నా వల్లే అన్న అంటూ.. తాను ఏర్పాటు చేసుకున్న నారావారి మీడియాతో ప్రమోటే చేసుకోవడం చంద్రబాబుకు అలావాటుగా మారింది.

విశాఖలో డేటా సెంటర్ గురించి మాట్లాడుతూ.. దాన్ని ఎప్పుడు మెటీరియలైజ్ చేశారు, జీవో ఎప్పుడు ఇచ్చారన్నది కూడా తెలుసుకోకుండా, గతంలో ఏం జరిగిందన్నది ప్రస్తావించకుండా అంతా నా వల్లే అన్న రీతిలో మాట్లాడుతున్నారు. 1992లో నేదురుమల్లి జనార్థనరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారు. అది నేను కట్టానని చంద్రబాబు చెప్పుకుంటూ వచ్చాడు. 2004 తర్వాత హైదరాబాద్ ఎంత అభివృద్ధి చెందిందీ.. రాజశేఖర్ రెడ్డితో పాటు మిగిలిన నేతలు ఏ స్థాయిలో అభివృద్ధి చేశారన్నది ఆయన ఏ రోజూ ఆలోచన చేయడు.

**అభివృద్ధి నిరంతర ప్రక్రియ..**

అభివృద్ధి అనేది ఓ నిరంతర ప్రక్రియ. 1956 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీలం సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, దామోదర సంజీవయ్య వంటి గొప్ప వ్యక్తులు ముఖ్యమంత్రులుగా పనిచేశారు. ఆ టైంలో వ్యవసాయం ప్రధానం. వాళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆ పదవి నుంచి తప్పుకున్న తర్వాత కూడా మేమేం అంతా చేశామని చెప్పుకున్న పరిస్థితి లేదు. వాళ్ల హయాంలోనే ఆంధ్రప్రదేశ్ అత్యధిక ఆహార ధాన్యాల ఉత్పత్తితో అన్నపూర్ణగా ఖ్యాతిపొందింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రాణహిత, చేవెళ్ల, నెట్టెంపాడు ప్రాజెక్టులు తెలంగాణాలోనూ, ఏపీలో పోలవరం ప్రాజెక్టకు అన్ని అనుమతిలు తీసుకువచ్చారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, అవుటర్ రింగ్ రోడ్డు, పీవీ నరసింహారావు ఎక్స్ ప్రెస్ హైవే వంటివి వైయస్ రాజశేఖర రెడ్డి తీసుకొచ్చారు. ఐటీని కూడా బూమ్ లోకి తీసుకొచ్చారు.

ఇప్పుడు మా నాన్న మైక్రోసాఫ్ట్ తెచ్చాడు. నేను గూగుల్ తెచ్చానని లోకేష్ మాట్లాడుతున్నాడు. ఐటీలో కర్ణాటక రాజధాని బెంగుళూరు కాంట్రిబ్యూషన్ చాలా ఎక్కువ. వాస్తవానికి కర్ణాటకలో ఎస్ ఎస్ కృష్ణగారు, ఏపీలో చంద్రబాబు గారు ఒకేసారి ముఖ్యమంత్రి అయ్యారు. మరి ఆయన నావల్లే బెంగుళూరుకు ఐటీకి వచ్చిందని చెప్పలేదు. ఇవాళ ఐటీ ఎక్స్ పోర్ట్స్ 210 బిలియన్ డాలర్లు ఉంటే అందులో బెంగుళూరు వాటా 80 బిలియన్ డాలర్లు అంటే 40 శాతం వాటా అంటే దాదారు రూ.7లక్షల కోట్లు వస్తుంది. తర్వాత హైదరాబాద్ రూ.1.3లక్షల కోట్లు ఉంది. ఎంత తేడా ఉంది. కానీ అక్కడ ఏ నాయకుడు మేమే ఐటీకి ఆద్యులనమి మాట్లాడలేదు. ఆ తర్వాత స్థానాల్లో పుణే, చెన్నై, ముంబాయి, గుర్ గావ్ ఉన్నాయి. మరి హైదరాబాద్ కంటే ఎక్కువ కాంట్రిబ్యూషన్ చేసిన చోట్ల అక్కడ నాయకులు చంద్రబాబులా నేనే అని చెప్పుకోలేదన్న సంగతి తెలుసుకోవాలి.

**సీఎంగా చంద్రబాబు ఫెయిల్యూర్స్...**

దాదాపు 16 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా చంద్రబాబు పనిచేశారు. ఆయన హయాం కంటే వైయస్సార్, కేసిఆర్ హయాంలోనే ఐటీ ఎగుమతులు పెరిగాయి. ఐటీ కాకుండా ఎలక్ట్రానిక్స్ లో మనమెక్కడున్నమో చూస్తే.. మనకన్నా తమిళనాడు ముందుంది. మనం కనీసం పదో స్థానంలో కూడా లేము. ఇక మిగిలిన సర్వీస్ ఎక్స్ పోర్ట్స్ లో కూడా మనం ముందులేం. గుజరాత్ 155 మిలియన్ డాలర్లు ఉంటే, మహారాష్ట్ర 138, కర్ణాటక 113, తమిళనాడు 75 బిలియన్ డాలర్లు ఉంటే, తీర ప్రాంతం లేని తెలంగాణాలో 55 బిలియన్ డాలర్లు ఎక్స్ పోర్ట్స్ ఉంటే సుమారు వేయి కిలోమీటర్ల తీర ప్రాంతం ఉన్న మన రాష్ట్రంలో 24.8 బిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నాయి. ఇవన్నీ సుదీర్ఘ కాలంపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన మీ ఫెయిల్యూర్స్ కాదా ?

రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా మీరు మఖ్యమంత్రిగా చేసి రాష్ట్రానికి ఏం చేయకుండా కాలాన్నివృధా చేశారు. వైయస్.జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కరోనా వంటి విపత్తులు వచ్చినా కూడా టీసీఎస్ వంటి సంస్థలతో ఒప్పందం చేసుకున్నారు. 2021లో ఆదానీ డేటా సెంటర్ కోసం జీవో కూడా ఇచ్చాం. కేవలం డేటా సెంటర్ పెడితే దానివల్ల ఉద్యోగాలు రావు... దీనివల్ల పెట్టుబడులు రూపంలో రూ. 10 నుంచి రూ.20 వేల కోట్లు పెట్టుబడులు కనిపిస్తున్నాయి, ఉద్యోగాలు 1000 లోపే ఉన్నాయి.కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం అనేకరకాలుగా ప్రోత్సాహకాలు ఇస్తున్న నేపధ్యంలో... ఐటీ పార్క్ వంటివి అభివృద్ధి చేయాలని నిబంధనలు పెట్టి ఆదాని కి ఇవ్వడం జరిగింది.

**వైయస్.జగన్ హయాంలోనే ఆదానీ డేటా సెంటర్...**

ఇవాల మీ అనుకూల మీడియా ద్వారా మొత్తం చంద్రబాబే చేస్తున్నారని చెబుతున్నారు. గూగుల్ ని ఆదాని, ఎయిర్ టెల్ భాగస్వామ్యం చేస్తున్నాయి. స్ట్రాటజికల్ లొకేషన్ లో వైజాగ్ ఉన్నందున సీ కోస్ట్ లో కేబుల్ పనులు ఎయిర్ టెల్ చూస్తుంది. ఇదంతా గతంలోనే జరిగింది. ప్రాజెక్టు 1, ప్రాజెక్టు 2 పేరుతో మధురవాడలో 130 ఎకరాలు, కాపులుప్పాడ స్థలం ఇచ్చారు. డేటా సెంటర్ వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు ఎక్కువగా రావడం లేదు కాబట్టి.. గరిష్టంగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉన్న ఐటీ పార్క్ కూడా ఏర్పాటు చేయాలని వైయస్.జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వాటికి శంకుస్థాపన చేస్తూ.. కండిషన్ కూడా పెట్టారు.

**ఓటు చోరీ తరహాలో చంద్రబాబు క్రెడిట్ చోరీ...**

కానీ చంద్రబాబు మాత్రం అంతా నేనే అని చెబుతారు. ఓటు చోరీ తరహాలో చంద్రబాబుది క్రెడిట్ చోరీ. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ. ఇంకా నేనే ఫోన్ కనిపెట్టానని చెప్పడం విడ్డూరం. అఫ్రికా ఒకప్పుడు నాగిరికతకు దూరంగా ఉన్న ప్రాంతాలు.. నేడు అక్కడ కూడా టెక్నాలజీ అడ్వాన్స్ గా ఉంది. 90లో చైనాది, మన దేశానికి ఒకటే జీడీపీ, ఇవాళ పోలిక లేకుండా పోయింది. సౌత్ అమెరికా,ఆఫ్రికా దేశాలు కూడా టెక్నాలజీలో మనకంటే మందుకు పోతున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో క్రమశిక్షణ ఎలా ఉంది, ప్రజలుఎలా కమిట్మెంట్ తో ఉంటారో అది అలవాడు చేసుకొండి



# దుబాయ్ లో ఫ్రెండ్స్ తో హీరోయిన్ బ్యాచిలరేట్?

2016లో ఒరు నాల్ కూత్తు అనే తమిళ మూవీతో హీరోయిన్ గా పరిచయమైన నివేదా పేతురాజ్, మెంటల్ మదిలో సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత తెలుగులో పలు సినిమాల్లో నటించిన నివేదా పేతురాజ్ త్వరలో పెళ్లి చేసుకోబోతున్న సంగతి తెలిసిందే. తన కాబోయే భర్తను పరిచయం చేస్తూ సోషల్ మీడియాలో ఈ విషయాన్ని మొన్నా మధ్య స్వయంగా నివేదానే వెల్లడించారు.



**దుబాయ్ బిజినెస్ మ్యాన్ తో నివేదా నిశ్చితార్థం**

రాజ్‌హిత్ ఇబ్రాన్ అనే బిజినెస్ మ్యాన్ ను నివేదా పెళ్లి చేసుకోనున్నారు. తన పర్సనల్ లైఫ్ ను సీక్రెట్ గా ఉంచడానికి ఇష్టపడే నివేదా అందులో భాగంగానే తన ఎంగేజ్‌మెంట్ ను కూడా పెద్దగా హంగూ ఆర్బాటం లేకుండా చేసుకుని సైలెంట్ గా విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలిపారు. ఈ ఏడాది చివర్లో లేదా నెక్ట్స్ ఇయర్ స్టార్టింగ్ లో నివేదా పెళ్లి జరనుందని కూడా వార్తలొచ్చాయి.

గత కొన్నేళ్లుగా దుబాయ్ లోనే ఉంటున్న నివేదా ఫ్యామిలీ నివేదా ఫ్యామిలీ ఎన్నో ఏళ్లుగా దుబాయ్ లోనే ఉంటున్నారు. అక్కడే నివేదా, రాజ్‌హిత్ మధ్య పరిచయం ఏర్పడి, అది కాస్తా ప్రేమగా మారి ఉంటుందని అందరూ భావిస్తున్నారు. అయితే నివేదా తాజా ఇన్‌స్టా స్టోరీ చూస్తుంటే ఆమె తన ఫ్రెండ్స్ తో కలిసి దుబాయ్ క్రీక్ హార్బర్ లో ఎంజాయ్ చేస్తూ కనిపించారు. ఆ ఫోటోలు, వీడియోలు చూసి దుబాయ్ లో నివేదా తన ఫ్రెండ్స్ తో కలిసి బ్యాచిలర్ పార్టీ ఎంజాయ్ చేస్తుందని నెటిజన్లు భావిస్తున్నారు .నివేదా ఇన్‌స్టా ఫీడ్ చూస్తుంటే బ్యాచిలర్ పార్టీ అంటే అందరినీ పిలిచి గ్రాండ్ గా చేయకుండా తన స్టైల్ లో నివేదా దాన్ని సెలబ్రేట్ చేసుకుంటుందేమో అని అనుమానాలొస్తున్నాయి. అసలే నివేదా తన పర్సనల్ లైఫ్ ను ఎక్కువగా బయటపడనీయకుండా జాగ్రత్త పడుతూ ఉంటారు. అందులో భాగంగానే ఇప్పుడు క్లోజ్ ఫ్రెండ్స్ తో కలిసి తన బ్యాచిలర్ పార్టీని కూడా చేసుకుని ఉంటారని అందరూ అభిప్రాయపడుతున్నారు. మరి నివేదా నిజంగానే తన క్లోజ్ ఫ్రెండ్స్ తో కలిసి బ్యాచిలర్ పార్టీ చేసుకున్నారా లేదా క్యాజువల్ గా ఫ్రెండ్స్ అందరూ కలిసి సరదాగా కలిశారా అనేది తెలియాల్సి ఉంది.



# బాలయ్య 'అఖండ-2'.. ఆ పనులన్నీ కంప్లీట్..



టాలీవుడ్ సీనియర్ హీరో, గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ లీడ్ రోల్ లో మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను అఖండ 2: తాండవం మూవీ రూపొందిస్తున్న విషయం తెలిసిందే. వారిద్దరి కాంబినేషన్ లో ఇప్పటి వరకు వచ్చిన సింహా, లెజెండ్, అఖండ సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్స్ గా నిలవడంతో అఖండ సీక్వెల్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి.దసరా పండుగ కానుకగా సెప్టెంబర్ 25వ తేదీన అఖండ సీక్వెల్ విడుదల కావాల్సి ఉండగా.. సినిమా షూటింగ్ ఆలస్యం కావడంతో వాయిదా పడింది. ఇప్పుడు డిసెంబర్ 5వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల అవ్వనుంది. దీంతో మేకర్స్ సినిమాకు సంబంధించిన పనులు పూర్తి చేస్తున్నారు. అందులో భాగంగా అన్ని డీల్స్ కంప్లీట్ చేసినట్లు తెలుస్తోంది.ఇప్పటికే అఖండ-2 థియేట్రికల్ రైట్స్ కళ్లు చెదిరే ధరకు అమ్ముడుపోగా.. రీసెంట్ గా శాటిలైట్ హక్కులు కూడా అదే విధంగా నెంబర్ కు సేల్ అయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే అఖండ సీక్వెల్.. ఓటీటీ రైట్స్ ను ప్రముఖ ఓటీటీ జియో హాట్ స్టార్ రూ.85 కోట్లకు దక్కించుకుందని ఇప్పటికే సినీ వర్గాల్లో టాక్ వినిపించింది.ఇప్పుడు అన్ని భాషల్లో కలిపి శాటిలైట్ రైట్స్ ను స్టార్ టీవీ రూ.60 కోట్లకు సొంతం చేసుకుందని తెలుస్తోంది. అలా మొత్తం డిజిటల్, శాటిలైట్ రైట్స్ ద్వారానే అఖండ-2 సినిమా రూ.145 కోట్లు రాబట్టిందని టాక్. ఇది బాలయ్య కెరీర్లోనే హయ్యెస్ట్ డీల్ అనే చెప్పాలి. బాలకృష్ణ చిత్రాలలో అత్యధిక ధరకు అఖండ-2కు చెందిన హక్కులు అమ్ముడయ్యాయి!ఇక సినిమా విషయానికొస్తే.. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. సంయుక్త హీరోయిన్ గా నటిస్తుండగా.. ఆది పినిశెట్టి, హర్షాలి మల్హోత్రా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రగ్యా జైస్వాల్ కూడా మరో ముఖ్యపాత్రలో కనిపించనున్నారు.తమన్ సంగీతంతోపాటు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తుండగా.. రీసెంట్ గా మిశ్రా సోదర ద్వయాన్ని రంగంలోకి దించారు. శక్తిమంతమైన నేపథ్య సంగీతం అందించడంతోపాటు గొప్ప ఆధ్యాత్మిక అనుభవాన్ని పంచేందుకు వారిని తీసుకొచ్చారు మేకర్స్. పండిట్ శ్రవణ్ మిశ్రా, పండిట్ అతుల్ మిశ్రా సంస్కృత శ్లోకాలు పఠించడంలో ఎంతో నైపుణ్యం ఉన్నవారన్న విషయం తెలిసిందే.